RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

LGTV

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,261 | పేజీలు -12 | శుక్రవారం - 16 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-



ఎస్‌బీఐ కీలక నిర్ణయం.. గృహ, వాహన రుణాలపై వడ్డీ పెంపు

- ఆర్‌బీఐ రెపో రేటు పెంపుతో పెరిగిన వడ్డీలు
- గృహ, వాహన రుణాల ఈఎంఐలపై భారం
- ఎంసీఎల్ఆర్‌ను 15 బేసిస్ పాయింట్ల మేర పెంపు
- అక్టోబర్ 15 నుంచి కొత్త రేట్లు అమల్లోకి

సీఎం రేవంత్ ఆదేశాల అమలు.. విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి.సురేశ్ సస్పెన్షన్

- విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని టీజీ జెన్‌కో ఉత్తర్వులు
- విద్యుదుత్పత్తి పెంపు పనుల్లో పర్యవేక్షణ లోపాలున్నట్లు ఆరోపణ
- విద్యుత్ కోతలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి
- ఉన్నతాధికారులపైనా చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక



హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మిగతా 2 లో

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా.. ఇదే మా విధానం: సీఎం చంద్రబాబు



- విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- గ్రామీణ మహిళల ఉత్పత్తుల కోసం 'స్వయం ఏపీ' బ్రాండ్ ఆవిష్కరణ
- మహిళలను సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- రాబోయే ఐదేళ్లలో మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తల తయారీకి ప్రణాళిక

అబ్దుల్ కలాంకు ఘన నివాళి: స్ఫూర్తి శిఖరమన్న చంద్రబాబు, ఆదర్శమన్న పవన్ కల్యాణ్



- మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నివాళులు
- దేశ అణు, సాంకేతిక రంగాలకు కలాం దిశానిర్దేశం చేశారన్న చంద్రబాబు



'రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు స్కామ్ ఆపాలి'..

సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ

"విదేశీ బొగ్గు దిగుమతి మునుగులో భారీ స్కామ్‌కు కుట్ర జరుగుతోంది

భోత్రా లాజిస్టిక్స్ అనే అనుమానాస్పద కంపెనీతో ముందే సీఎం చీకటి ఒప్పందం చేసుకున్నారు

భోత్రా లాజిస్టిక్స్‌తో ప్రభుత్వం, సింగరేణి చేసుకున్న ఒప్పందాలను బయటపెట్టాలి

మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలి



కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం.. రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్!

- బొగ్గు నిల్వలు, సమీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ
- ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ

సరస్ మేళా.. ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలి

సైనిక రహస్యాలు లీక్ చేసేవారిని కాల్చి చంపాలన్న ట్రంప్


★ త్వరలో డ్వాక్రా సంఘాల టర్నోవర్ రూ.10 లక్షల కోట్లు కావాలన్న సీఎం

అమరావతి: విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'జాతీయ సరస్ మేళా' వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఈ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల నైపుణ్యానికి, వారి ఉత్పత్తులకు వేదికగా నిలిచే ఈ కార్యక్రమానికి కనకదుర్గమ్మ సన్నిధి, కృష్ణమ్మ తీరం వేదిక కావడం విశేషం. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడలో మిగతా 2 లో


ఏషియన్ గేమ్స్ విజేతలను అభినందించిన ప్రధాని మోదీ

'140 కోట్ల మంది భారతీయులను గర్వపడేలా చేశారు

- 'త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడమే అతిపెద్ద విజయ
- మీ విజయాలు మీకు మాత్రమే పరిమితం కావు. దేశంలోని కోట్లాది మంది ప్రజలకు చెందినవి
- యావత్ దేశం తరపున మీకు అభినందనలు తెలియజేస్తున్నాను"



ఢిల్లీ: ఏషియన్ గేమ్స్ 2026లో పతకాలు సాధించిన భారత క్రీడాకారులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం అభినందించారు. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో భారత క్రీడా బృందంతో మిగతా 2 లో



లలితా త్రిపుర సుందరిగా బెజవాడ దుర్గమ్మ.. పోటెత్తిన భక్తులు

- అమ్మవారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు
- శ్రీచక్ర అధిష్టాన దేవతగా, మోక్ష ప్రదాయినిగా లలితా దేవికి పూజలు
- అమ్మవారిని దర్శించుకుని ఏర్పాట్లను ప్రశంసించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం

యూకే మేయర్ల బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

★ రానున్న రోజుల్లో తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి

★ డిసెంబర్ 7--9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

★ బ్రిటన్ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు సీఎం ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు విధానపరమైన కొనసాగింపు ఉంటుందని, పెట్టుబ డులు సురక్షితంగా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి బ్రిటన్ ప్రతినిధి బృందానికి భరోసా ఇచ్చారు. నైపుణ్యం కలి గిన మానవ వనరులు, అనుకూల వ్యాపార వాతా వరణం తెలంగాణకు బలమని చెప్పారు. ప్రపంచంలోని ఇతర రాష్ట్రాలతో తెలంగాణ పోటీపడుతోందని, రానున్న కొన్నే ళ్లలో తయారీ రంగం అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమి స్తామని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో బ్రిటన్‌లోని యార్క్‌షైర్ ప్రాంతానికి చెందిన ఉన్నతస్థాయి మిగతా 2 లో



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది

- స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- ఒకే దశలో పుర పోరు..
- 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలకు నోటిఫికేషన్
- 28న పోలింగ్.. 30న ఫలితాలు
- పరిషత్ ఎన్నికలకు నవంబరు 3న పోలింగ్, 5న ఫలితాలు
- పంచాయతీలకు మూడు విడతల్లో నవంబరు 26, 29, డిసెంబరు 2న పోలింగ్
- పోలింగ్ రోజే ఓట్ల లెక్కింపు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి రంగిశెట్టి
www.localguidenews.com

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది

అమరావతి: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంఘాల్లో ఎన్నికలకు బుధవారం నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కూడా తక్షణమే అమల్లోకి వచ్చింది. మొత్తం మూడు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నారు. మున్సిపల్ ఎన్నికలకు ఒకే దశలో పోలింగ్ నిర్వహిస్తారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు కూడా ఒకే దశలో పోలింగ్ జరగనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ మూడు విడతల్లో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ బుధవారం విడుదల చేసింది. 123 పట్టణ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ప్రకటించినా...వంద చోట్లే ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేశారు. వీటిలో 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంఘాలు ఉన్నాయి. శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, కాకినాడ, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలు, 19 పురపాలక సంఘాలకు డిసెంబరులో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. వాటికి ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల కానుంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నాలుగు నోటిఫికేషన్లు వేర్వేరుగా జారీ చేసింది. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ), విజయవాడ నగరపాలక సంస్థలకు వేర్వేరుగా రెండు నోటిఫికేషన్లు ఇచ్చారు. విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం నగరపాలక సంస్థలతోపాటు.. 87 పురపాలక సంఘాలకు మరో రెండు నోటిఫికేషన్లు జారీ చేసింది. 16వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. 28న పోలింగ్.. 30వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు.

9,983 ఎంపీటీసీ, 662 జడ్పీటీసీ స్థానాలకు అక్టోబరు 21న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. నవంబరు 3న పోలింగ్, 5న ఫలితాలు వెల్లడవుతాయి. 13,185 గ్రామ పంచాయతీలకు నవంబరు 26, 29, డిసెంబరు 2న పోలింగ్ నిర్వహించనున్నారు. ప్రతి విడతలోనూ పోలింగ్ రోజునే ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

16 నుంచి నామినేషన్ల స్వీకరణ

మున్సిపల్ ఎన్నికలకు శుక్రవారం నుంచి పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరించనున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ బుధవారం ఇచ్చిన నోటిఫికేషన్‌పై మళ్లీ మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల వారీగా ఎన్నికల అధికారులు శుక్రవారం ఉదయం ఎన్నికల నోటీస్ జారీ చేసి ప్రక్రియను ప్రారంభిస్తారు.

ఏషియన్ గేమ్స్ విజేతలను అభినందించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ఏషియన్ గేమ్స్ 2026లో పతకాలు సాధించిన భారత క్రీడాకారులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం అభినందించారు. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో భారత క్రీడా బృందంతో సమావేశమైన ఆయన.. స్వర్ణ పతకాలు సాధించిన పురుషుల, మహిళల క్రికెట్ జట్ల సభ్యులతో పాటు ఇతర పతక విజేతలను ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా మోదీ పతక వీరులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. "140 కోట్ల మంది భారతీయులను గర్వపడేలా చేశారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడమే అతిపెద్ద విజయం. మీ విజయాలు మీకు మాత్రమే పరిమితం కావు. దేశంలోని కోట్లాది మంది ప్రజలకు చెందినవి. యావత్ దేశం తరఫున మీకు అభినందనలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. భారత క్రీడాకారులు తమ విజయాలతో దేశ ప్రతిష్ఠను పెంచారని ప్రధాని కొనియాడారు. ఈ సమావేశంలో క్రీడాకారులు మోదీతో ఫొటోలు దిగారు. పలువురు తమ జ్ఞాపికలను ఆయనకు అందజేశారు. 17 ఏళ్ల ఆర్చరీ క్రీడాకారిణి కుమ్కుమ్ మొహోద్ తన సంతకంతో కూడిన విల్లును ప్రధానికి బహూకరించింది. ఈ కార్యక్రమానికి ఐసీసీ ఛైర్మన్ జై షా సహా పలు క్రీడా సంఘాల ప్రముఖులు హాజరయ్యారు.

రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం

హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు విధానపరమైన కొనసాగింపు ఉంటుందని, పెట్టుబ డులు సురక్షితంగా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి బ్రిటన్ ప్రతినిధి బృందానికి భరోసా ఇచ్చారు. నైపుణ్యం కలి గిన మానవ వనరులు, అనుకూల వ్యాపార వాతా వరణం తెలంగాణకు బలమని చెప్పారు. ప్రపంచంలోని ఇతర రాష్ట్రాలతో తెలంగాణ పోటీపడుతోందని, రానున్న కొన్నే ళ్లలో తయారీ రంగం అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమి స్తామని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో బ్రిటన్‌లోని యార్క్‌షైర్ ప్రాంతానికి చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో సీఎం సమావేశమ య్యారు. దక్షిణ యార్క్‌షైర్ మేయర్ ఒలివర్ కాప్‌కార్డ్, వెస్ట్ యార్క్‌షైర్ మేయర్ ట్రేసీ బ్రాబిన్, యార్క్ అండ్ నార్త్ యార్క్‌షైర్ మేయర్ డేవిడ్ స్మైత్ ఈ బృందానికి నేతృత్వం వహించారు. భారత్--బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో తెలంగాణ, యూకే ప్రాంతాల మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, విద్య, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడంపై చర్చించారు. దేశంలోనే అతి పిన్న వయసున్న రాష్ట్రంగా తెలంగాణ ఐటీ, ఔషధాలు, జీవశాస్త్రాలు, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, రక్షణ, ఎల క్ట్రానిక్స్ తయారీ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తోందని సీఎం వివరించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు బ్రిటన్ పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు.

నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక విశ్వవిద్యాలయం

కృత్రిమ మేధ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం ఈ సందర్భంగా తెలి పారు. పరిశ్రమల భాగస్వామ్యంతో నేరుగా నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణ దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక 'తెలంగాణ రైజింగ్--2047' రూపకల్పన లో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ కీలకమైన విజ్ఞాన భాగస్వామిగా వ్యవహరించారని చెప్పారు. 30 వేల ఎకరాల్లో ప్రపంచస్థాయి ఉపగ్రహ నగరంగా అభివృద్ధి చేయ నున్న భారత్ ఫ్యూచర్ సిటీ మాస్టర్‌ప్లాన్‌ను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసి, నదీతీర ఆర్థిక కార్యకలాపాలు, రాత్రివేళ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా యూకే--ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన 'యూకే--ఇండియా సీతఃటీఏ అండ్ రీజినల్ సినర్జీస్' నివేదికను సీఎం ఆవిష్కరించారు.

తెలంగాణతో భాగస్వామ్యంపై ఆసక్తి

అధునాతన తయారీ, వైద్యం, డిజిటల్ సాంకేతికత, రక్షణ, ఏరోస్పేస్, సాంకేతిక వస్త్రాలు, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూకే ప్రతినిధులు ఆసక్తి చూపారు. వివిధ రంగాల్లో 1.50 లక్షల వ్యాపార సంస్థలు కలిగిన యార్క్‌షైర్‌కు, తెలంగాణకు అనేక ఉమ్మడి ప్రయోజనాలున్నాయని దక్షిణ యార్క్‌షైర్ మేయర్ ఒలివర్ కాప్‌కార్డ్ చెప్పారు. తెలంగాణ, యార్క్‌షైర్ మధ్య అనేక సారూప్యతలు, ఉమ్మడి ప్రయో జనాలున్నాయని, తాము సోదరసోదురీమణుల్లాంటి వార మని వెస్ట్ యార్క్‌షైర్ మేయర్ ట్రేసీ బ్రాబిన్ వ్యాఖ్యా నించారు. ఈ సమావేశంలో యూకే--ఇండియా బిజినెస్ కౌన్సిల్ సీఈవో కిశోర్ జయ రామన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ ప్రతినిధులు, సీఎస్ సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా..

ఇదే మా విధానం: సీఎం చంద్రబాబు



అమరావతి: మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, సంపద సృష్టికర్తలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో వేదిక కల్పిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. దసరా శరన్నవరాత్రుల వేళ ఇంద్రకీలాద్రి సాక్షిగా ఈ మేళా నిర్వహించడం నగరానికి మరింత శోభను తెచ్చిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

గ్రామాలే ఉపాధి కేంద్రాలుగా..

రాష్ట్రంలో 1.10 కోట్ల మంది సభ్యులతో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు (డ్వాక్రా) ఉన్నాయని, ఇవి ఏటా రూ.69 వేల కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. నిన్నటి పొదుపు సంఘాలు నేడు వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందుతున్నాయని, భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని, ఇది కేవలం ప్రదర్శన కాదని, గ్రామీణ ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెటింగ్ అవకాశాలు కల్పించే దిశగా తొలి అడుగని పేర్కొన్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ, కొత్త వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని మహిళలకు సూచించారు.

సాంకేతికతతో ప్రపంచ మార్కెట్‌కు..

'స్వయం ఏపీ' బ్రాండ్ ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేస్తామని చంద్రబాబు తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకున్నప్పుడే 'వికసిత్ భారత్' లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు. మహిళల భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూనే, వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఒక ఉపాధి కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ కీలక నిర్ణయం..
గృహ, వాహన రుణాలపై వడ్డీ పెంపు

ఢిల్లీ: దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రుణగ్రహీతలపై వడ్డీ భారాన్ని పెంచింది. వివిధ రుణాలపై వడ్డీ రేట్లను సవరిస్తూ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. సవరించిన ఈ నూతన రేట్లు 2026 అక్టోబర్ 15వ తేదీ (నేటి) నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇటీవల రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచిన నేపథ్యంలో ఎస్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపుతో గృహ, వాహన, వ్యక్తిగత రుణాలకు సంబంధించిన నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) పెరగనున్నాయి. ఎస్‌బీఐ తాజా సవరణ ప్రకారం, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు 7.90 శాతం నుంచి 8.15 శాతానికి పెరిగింది. అలాగే రెపో లింక్డ్ లెండింగ్ రేటు 7.50 శాతం నుంచి 7.75 శాతానికి చేరింది. ఈ రెండు రేట్లు పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) మేర పెరిగాయి. సాధారణంగా కొత్త గృహ, వాహన రుణాలు ఈ రేట్లకే అనుసంధానమై ఉంటాయి కాబట్టి, ఈ రుణాల ఈఎంఐలు తక్షణమే పెరగనున్నాయి. వీటితో పాటు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (వీజూ=)ను కూడా ఎస్‌బీఐ సవరించింది. మూడు నెలలు, ఏడాది, రెండేళ్లు, మూడేళ్ల కాలపరిమితి కలిగిన ఎంసీఎల్‌ఆర్‌పై వడ్డీ రేటును 15 బేసిస్ పాయింట్ల (0.15%) మేర పెంచింది. దీంతో ఏడాది కాలపరిమితి గల ఎంసీఎల్‌ఆర్ 8.70 శాతం నుంచి 8.85 శాతానికి చేరుకుంది. పాత గృహ రుణాలు, వ్యక్తిగత, కార్పొరేట్ రుణాలు ఎక్కువగా ఎంసీఎల్‌ఆర్‌తో ముడిపడి ఉంటాయి. అయితే, ఓవర్‌నైట్, ఒక నెల కాలపరిమితి గల ఎంసీఎల్‌ఆర్‌లో ఎటువంటి మార్పులు చేయకపోవడం గమనార్హం. వడ్డీ రేట్ల పెంపు నిర్ణయంతో EBLR, RLLR, MCLR ఆధారిత ఫ్లోటింగ్ వడ్డీ రేట్లతో రుణాలు తీసుకున్న వారిపై ఈఎంఐల భారం పడనుంది. సవరించిన ఈ రేట్లను తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఎస్‌బీఐ వెల్లడించింది.

ఇంటర్నెట్ నిలిపివేత: సుప్రీంకోర్టుకు

కేంద్ర హోం సెక్రటరీ బేషరతు క్షమాపణ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల సందర్భంగా ఇంటర్నెట్ సేవల నిలిపివేతకు సంబంధించి దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ వ్యవహారంపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సుప్రీంకోర్టుకు బేషరతుగా క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అక్టోబర్ 10న ఢిల్లీలో భారీ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అక్టోబర్ 9వ తేదీ రాత్రి 10 గంటల నుంచి అక్టోబర్ 10 రాత్రి 10 గంటల వరకు, అంటే 24 గంటల పాటు రైసీనా హిల్స్ పరిసరాల్లోని 4 కిలోమీటర్ల వ్యాసార్ధంలో సెల్యులర్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. అయితే, వై-ఫై, బ్రాడ్‌బ్యాండ్ వంటి సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించలేదని హోం సెక్రటరీ తన అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా ఢిల్లీ పోలీసులు చేసిన అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. కాగా, నిరసనల సందర్భంగా మెట్రో, రైళ్లు సహా ఇతర అత్యవసర సేవలను పూర్తిగా నిలిపివేయవద్దని సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం ఈ ఆదేశాలను ఉల్లంఘించడమేనంటూ కోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, కేంద్ర హోం కార్యదర్శి, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సహా ఇతర ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులోనే హోం సెక్రటరీ తాజాగా క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ సమర్పించారు. మరోవైపు, ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ సైతం తన అఫిడవిట్‌ను కోర్టుకు సమర్పించారు. జులై 20న జరిగిన నిరసనల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం, నిరసనకారులను నియంత్రించడం కష్టతరంగా మారడం, సామాన్య ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడం వంటి కారణాలతో అక్టోబర్ 10న తలపెట్టిన ఆందోళనలకు అనుమతి నిరాకరించినట్లు ఆయన తెలిపారు. ఈ అఫిడవిట్‌లను పరిశీలించిన అనంతరం సుప్రీంకోర్టు తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోనుంది.

సరస్ మేళా.. ప్రతి ఇంటి నుంచి

మహిళా పారిశ్రామికవేత్త రావాలి

అమరావతి: విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'జాతీయ సరస్ మేళా' వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఈ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల నైపుణ్యానికి, వారి ఉత్పత్తులకు వేదికగా నిలిచే ఈ కార్యక్రమానికి కనకదుర్గమ్మ సన్నిధి, కృష్ణమ్మ తీరం వేదిక కావడం విశేషం. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడలో ఈ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ తర్వాత తొలిసారిగా ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదుర్కొని రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ద్రౌపది ముర్ము జీవితం మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. మహిళలు సంకల్పిస్తే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ముర్ము నిరూపించారని ప్రశంసించారు. మహిళా శక్తిని చాటేందుకే విజయవాడలో ఈ మేళాను ఏర్పాటు చేశామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన 650 స్టాళ్లు మహిళల నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం, కొత్త వ్యాపార అవకాశాలు సృష్టించడం ఈ మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ ఉత్పత్తులు జాతీయ ఉత్పత్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను ప్రారంభించిన డ్వాక్రా ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా ఒక చరిత్ర సృష్టిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాలు రూ.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుంటూ, లక్ష కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్నాయని, త్వరలోనే ఇది రూ.10 లక్షల కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. త్వరలోనే పది లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చూడబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆరు కోట్ల మందిని వ్యాపారవేత్తలుగా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని, ఆయన స్ఫూర్తి ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే తమ ఆశయమని సీఎం స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ ఆదేశాల అమలు..

విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీ జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్‌పైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పంట చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రానున్న 20 రోజులు పంటలకు కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సరఫరా పెంచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరా పరిస్థితులపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్లక్ష్యాన్ని సహించబోనని, ప్రజలకు తాను జవాబుదారీగా ఉన్నానని స్పష్టం చేశారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి
స్ఫూర్తి శిఖరమన్న చంద్రబాబు, ఆదర్శమన్న పవన్ కల్యాణ్

అమరావతి: భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధికి, సమాజానికి కలాం అందించిన అసమాన సేవలను వారు స్మరించుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలాంను "స్ఫూర్తి శిఖరం"గా అభివర్ణించారు. ఆయన ఒక అరుదైన వ్యక్తిత్వమని, భారత అణు, సాంకేతిక రంగాలకు సరికొత్త దిశానిర్దేశం చేసిన దార్శనికుడని కొనియాడారు. కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని 'ఎక్స్' వేదికగా ఆయన పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సందేశంలో.. రామేశ్వరంలోని ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, దేశం గర్వించే శాస్త్రవేత్తగా, "ప్రజా రాష్ట్రపతి"గా కలాం ఎదిగిన తీరును కొనియాడారు. ఎస్‌ఎల్‌వీ-3, అగ్ని, పృథ్వి క్షిపణుల రూపకల్పన, పోఖ్రాన్-2 అణు పరీక్షలు, టెక్నాలజీ విజన్ 2020 వంటి కీలక ఘట్టాలలో ఆయన పోషించిన అద్వితీయ పాత్రను ఈ సందర్భంగా గుర్తుచేశారు. సామాన్య నేపథ్యం ఉన్నత లక్ష్యాల సాధనకు అడ్డంకి కాదని కలాం జీవితం నిరూపిస్తుందన్నారు. శాస్త్రీయ దృక్పథం, స్వయం సమృద్ధి, నిరంతర అభ్యాసం వంటి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం..

రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్!

హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజలు కలిసి మీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకోవాలంటూ సీఎం రేవంత్‌ను హెచ్చరించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్ రావు విమర్శించారు. కనీసం బొగ్గు నిల్వలు సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: కాలకమ్రి రెండెడ్డి

లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ నోబుల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : "లయన్స్ క్లబ్ నల్లగొండ నోబుల్" ఆధ్వర్యంలో దేవరకొండ రోడ్డులోని మారుతీనగర్ లో నివాసం ఉంటూ కుందరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న 47 సంవత్సరాల వయసు గల జంపాల గోపాల్ కి 5 వేల రూపాయలు (5000/-) విలువగల నిత్యవసర సరుకులు వారి గృహంలో అందించడం జరిగింది. క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లయన్ వెంకటరెడ్డి యాస దాతృత్వంతో ఈ సేవాకార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు కృష్ణ శేఖర్ బుర్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ మల్లయ్య ముప్పిడి , తాజా మాజీ అధ్యక్షులు లయన్ ఎం జె ఎఫ్ సైదులు తంతెనపల్లి , జిఎస్టి కోఆర్డినేటర్ లయన్ నాగిరెడ్డి ముల్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రోత్సహం అందించిన తెలియజేస్తున్నాం.

ఓటరు జాబితా సవరణ మార్పులు, చేర్పులను
స్వయంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,



లోకల్ గైడ్ అక్టోబర్ 15 గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, మండలంలోని బొద్దుగొండ, మదనాపురం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు, ఈరోజు రేపు జరిగే స్పెషల్ ఇండెన్సివ్ రివిజన్, ా×= కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ మార్పులు, చేర్పులను స్వయంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. మదనాపురం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం సర్వేను కొనసాగించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు సమాచారం అందించాలని, రైతును కూడా తమ భూముల యొక్క హద్దులను ముందుగా స్థిరపరచుకోవాలని తద్వారా సర్వే సులభంగా పారదర్శకంగా కొనసాగుతుందని కలెక్టర్ సూచించారు, ప్రస్తుత ఎలోని పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంట మార్పిడి విధానం వైపు మొగ్గోచుపాలని నీటి వాడకం తక్కువగా ఉండే పంటలను వేయాలని రైతులకు సూచించారు, వివిజి రాంజీ ఉపాధి హామీ పథకం కింద రైతులకు వివిధ పనులను అప్పగించాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ను ఆదేశించారు, మండలంలో సాగునీరు, త్రాగునీరు సరఫరా లో ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అర్హత కలిగిన రైతులందరికీ పంట రుణాలను అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ చీర శ్రీనివాసులు, స్థానిక తహసిల్దార్ నాగ భవాని , రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ రెడ్డి, సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

ఎన్హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నిరవధిక సమ్మెకు మాజీ ఎంపీ మాలోత్ కవిత సంఘీభావం



మహబూబాబాద్, అక్టోబర్ 15, లోకల్ గైడ్ : ఎన్హెచ్ఎం ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ మాలోత్ కవిత డిమాండ్ చేశారు. మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. గురువారం సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులతో కలిసి ధర్నాలో పాల్గొని, వారి న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఆరోగ్య సిబ్బంది, నేడు తమ హక్కుల సాధన కోసం ఆందోళన బాట పట్టడం విచారకరమన్నారు. దీర్ఘకాలంగా అరకొర వేతనాలతో పనిచేస్తున్న ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాజ్యసభ సభ్యుడు ఒద్దిరాజు రవిచంద్రతో మాట్లాడి, ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కోటమైసమ్మ జాతరకు సర్వం సిద్ధం!

శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్): ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలోని ప్రసిద్ధ శ్రీ కోటమైసమ్మ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా జాతర మహోత్సవానికి ఆలయ కమిటీ సన్నాహాలు ముమ్మరం చేసింది. ఉత్సవాలకు సంబంధించిన ప్రచార పోస్టర్, బ్రోచర్లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్స పట్టాభి రామారావు, ఆలయ కార్యనిర్వహణాధికారి కె. వెంకటయ్య పాల్గొన్నారు. జాతర నిర్వహణ, భక్తులకు కల్పించనున్న సౌకర్యాలు, ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్ల గురించి నిర్వాహకులు ఎమ్మెల్యేకు వివరించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆకర్షణీయమైన అలంకరణలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, శ్రీ కోటమైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా విజయవంతం కావాలని కోరుకుంటూ ఆలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో ఇమ్మడి దంపతులు!


బీసీ కాలనీలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు..

భక్తుల చేతుల మీదుగా ఘన సత్కారం

కారేపల్లి (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి బీసీ కాలనీలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, తిరుపతిరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి భావంతో అమ్మవారిని దర్శించుకుని, నవరాత్రి ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. దుర్గామాత మండపం వద్ద భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఇమ్మడి దంపతులకు భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారి సేవాభావాన్ని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతుండగా, ఇమ్మడి దంపతుల పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఇమ్మడి దంపతులు ఆకాంక్షించారు. భక్తి, ఐక్యత, సేవాభావంతో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పీఏస్ఆర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోగర శ్రీనుతో పాటు అమ్మవారి భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నల్లగొండ నగరంలోని అన్ని డివిజన్లో ప్రతి ఇంటింటికి తిరిగి ఉద్యోగస్తులను, గ్రాడ్యుయేట్లు ను కలిసి , గ్రాడ్యుయేట్స్ ఓట్లు నమోదు చేయించాలి.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. : పట్టభద్రుల ఎన్నికల ఓటు నమోదు, కార్యక్రమంలో భాగంగా నగరంలోని 1నుంచి 25 వార్డుల వరకు.. ముఖ్య నాయకులు ,కార్పొరేటర్లు ,కాంటెస్ట్ కార్పొరేటర్లు పట్టభద్రుల ఓటు నమోదు ఎన్రోలర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల నమోదు కార్యక్రమాన్ని సమీక్షించారు.ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ ఎన్రోలర్లు,కార్పొరేటర్లు కాంటెస్టెడ్ కార్పొరేటర్లు ముఖ్య నాయకులు , నగరంలోని ఎవరికి వారి సంబంధించిన డివిజన్లలో .. ఇంటింటికి తిరిగి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేయాలని, ఒకవేళ ఇప్పటికే ఓటర్ నమోదు చేయించుకున్న వారి వివరాలు తీసుకొని నమోదు చేసుకోవాలని కోరారు.. ముఖ్యంగా నల్లగొండలోని వివిధ డివిజన్లలోని.. కాలనీలలో ప్రతి ఇంటికి తిరిగి ఉద్యోగస్తులను, గ్రాడ్యుయేట్లను, గ్రాడ్యుయేట్ ఓటర్ గా నమోదు చేయించాలని,ఈ విషయంలో ఎవరు కూడా అశ్రద్ధ చేయవద్దని ప్రతి ఒక్కరు కూడా నమోదు కార్యక్రమం లో భాగస్వాములై పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. ఏనుగుల రాకేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, తాను ఓటర్ నమోదు కొరకు ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లా తిరుగుతున్నానని ఎక్కడికి పోయినా మంచి రెస్పాన్స్ వస్తున్నదని... ఇది పార్టీ భవిష్యత్తు గెలుపుకు బాట వేస్తుందని.. గతంలో పట్ట బద్రులను ఓటర్ల గా నమోదు చేయకపోవడటం వల్ల మనం ఓడిపోయామని, కానీ ఈసారి అలా జరగడానికి వీలు లేదని, మూడు జిల్లాలోని మొత్తం 36 నియోజకవర్గాల్లో 34 చోట్ల కాంగ్రెస్ వారి మిత్రపక్షం అధికారంలో ఉందని .. వారి అధికారాన్ని డబ్బులను.. అడ్డుకొని మనం ఎన్నికల్లో గెలిస్తే... వచ్చే సాధారణ ఎన్నికల్లో మనకు తిరుగుండదని.. కాబట్టి ప్రతి ఒక్కరు ఓటర్ నమోదుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు.. మారగోని భవాని గణేష్,పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి,బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్,గోపగోని స్వాతి రాజశేఖర్.. ముఖ్య నాయకులు పిన్నపరెడ్డి మదుసూదన్ రెడ్డి, సయ్యద్ జాఫర్ ,చింతల యాదగిరి, బొజ్జ వెంకటయ్య, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి,దండంపెల్లి సత్తయ్య, పొనుగోటి జనార్దన్ రావు, భాషపాక హరికృష్ణ మాతంగి అమర్,పున్న వెంకన్న, వజ్జ శ్రీనివాస్, అష్టల్ ఖాన్, శంషుద్దీన్,పెద్దులు, నరేష్, కోట్ల అశోక్ రెడ్డి, షాగటి వెంకన్న, ఆయా డివిజన్లకు చెందిన ఎన్ రోలర్లు ముఖ్య నాయకులు చెందిన పాల్గొన్నారు

కళ్యాణలక్ష్మి తో పేదలకు ఊరట

తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం

రైతు బాగుపడాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయం

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 15 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లోసుల్తానాబాద్ పట్టణ, మండలం ఎలిగేడు మండలాలకు చెందిన 140 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.1,40,16,240/- విలువ గల చెక్కుల పంపిణీతో పాటు సుల్తానాబాద్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు పాదరక్షలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామ ఉపసర్పంచ్ కవ్వంపల్లి కార్తీక్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ప్రభుత్వ విప్ విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామంగా రాష్ట్రం అభివృద్ధితో పాటు ప్రజల ప్రయోజనాల కోసం పరితపిస్తున్నారని అందులో భాగంగానే రైతుల వడ్ల సన్న వడ్లకు బోనస్ అందిస్తూ కొనుగోలు చేపడుతూ రైతులకు మద్దతు ధర అందిస్తున్నారని వివరించారు. మీ ఎమ్మెల్యేగా విజయరమణ రావు నేను అండగా ఉన్నంతకాలం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాటుపడతారని పదవిలో ఉన్న లేకున్నా రైతుల, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు రానున్న వేసంగీ లో ఎట్టి పరిస్థితుల్లో వరి పొలాలు వేయవద్దని ఎలినోవా ప్రభావంతో తీవ్ర ఎండలు కాచే అవకాశాలు ఉన్నాయని తద్వారా భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు వేసిన పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వరి కి బదలు ఆరుతడి పంటలు వేసి లబ్ధి పొందాలని ఏ పంట వేసినా ప్రభుత్వంతో తాను కొనుగోలు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ డి రమేష్, సుల్తానాబాద్ ఎలిగేడు మండలాల సింగిల్ విండో చైర్మన్లు చిలుక సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల రాయమల్లు, చింతల రాజు, సిద్ద తిరుపతి, ఊట్ల వరప్రదీప్, తోరికొండ ప్రభాకర్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు ధన నాయక్ దామోదర్ రావు, అల్లంకి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ.20 లక్షల విలువైన పేలుడు పదార్థాలు స్వాధీనం

20 వేల ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, 90 బూస్టర్లు,
రెండు వాహనాలు, ఆరు సెల్ఫోన్లు స్వాధీనం
ఏడుగురు నిందితుల అరెస్ట్..
మరో ఇద్దరిపై కేసు నమోదు
ఉత్తరప్రదేశ్ నుంచి తెలంగాణకు
అక్రమంగా పేలుడు పదార్థాల రవాణా
మైన్స్, క్రషర్లకు అధిక ధరలకు విక్రయించేందుకు కుట్ర
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 15 : ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం పిప్పర్వాడ టోల్ ప్లాజా సమీపంలో పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు.గురువారం జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..

పేలుడు పదార్థాలను అక్రమంగా రవాణా చేయడం, ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకుండా నిల్వ చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిప్పర్వాడ టోల్ ప్లాజా సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, రెండు వాహనాల్లో అనుమానాస్పదంగా పేలుడు పదార్థాలను తరలిస్తున్న ఏడుగురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను తనిఖీ చేయగా భారీ మొత్తంలో ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, బూస్టర్లు బయటపడ్డాయి.

ఉత్తరప్రదేశ్ నుంచి అక్రమ రవాణా

విచారణలో నిందితులు ఉత్తరప్రదేశ్కు చెందిన రవికుమార్ అనే వ్యక్తి ద్వారా పేలుడు పదార్థాలను సమకూర్చుకుంటున్నట్లు వెల్లడైంది. అక్కడి కంపెనీ నుంచి ఇతరుల పేర్లపై బిల్లులు తీసుకొని, బూస్టర్ బాక్సుల్లో ఎలక్ట్రానిక్ డిటోనేటర్లను నింపి తెలంగాణకు తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. అనంతరం వాటిని క్రషర్లు, క్వారీలు, మైన్స్కు అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.ఈ క్రమంలో నిందితులు రెండు వాహనాల్లో ఉత్తరప్రదేశ్కు వెళ్లి పేలుడు పదార్థాలను తీసుకువస్తుండగా, జైనథ్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు.

స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:


1. ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు -- 20,000 (అంచనా విలువ రూ.19,00,000).2. బూస్టర్లు -- 90 (అంచనా విలువ రూ.15,000). 3. బొలెరో వాహనం -- 1 (నంబర్: ూ03ఖదీ0194). 4. హోండా సిటీ కారు -- 1 (నంబర్: ూ04ఱ=6575). 5. సెల్ఫోన్లు -- 6. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాల మొత్తం అంచనా విలువ రూ.19.15 లక్షలు. వాహనాల విలువను ఇందులో కలపలేదు. మొత్తం స్వాధీనం విలువను సుమారు రూ.20 లక్షలుగా పేర్కొన్నారు.ఈ ఘటనపై జైనథ్ పోలీస్ స్టేషన్లో మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి, ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. పేలుడు పదార్థాలను ఎక్కడి నుంచి సేకరించారు, ఎవరెవరి ప్రమేయం ఉందనే అంశాలపై పోలీసులు లోతుగా విచారణ చేపడుతున్నారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే అక్రమ కార్యకలాపాలపై పోలీసు శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అరెస్టయిన నిందితుల వివరాలు: 1. చెప్యాల పరశురాము (30) -- తండ్రి: రవి, స్వస్థలం: కనగుర్తి గ్రామం, ఓదెల మండలం, పెద్దపల్లి జిల్లా; ప్రస్తుతం మేడిపల్లి, బోడుప్పల్ ప్రాంతం.2. వల్లెపు తేజ (23) -- తండ్రి: స్వామి, స్వస్థలం: దుర్గా నగర్ కాలనీ, హనుమకొండ; ప్రస్తుతం కొప్పూర్ గ్రామం, భీమదేవరపల్లి మండలం.3. కదం శ్రావణ్ (36) -- తండ్రి: రాములు, నివాసం: నరసింహులపల్లి గ్రామం, వీణవంక మండలం.4. కస్తూరి సునీల్ (26) -- తండ్రి: ఐలయ్య, నివాసం: కొప్పూర్ గ్రామం, భీమదేవరపల్లి మండలం.5. సూర రంజిత్ (25) -- తండ్రి: మైసయ్య, నివాసం: విశ్వనాథ్ కాలనీ, భీమదేవరపల్లి.6. కస్తూరి మధు కిరణ్ (28) -- తండ్రి: మొండయ్య, నివాసం: చింతలపల్లి గ్రామం, శంకరపట్నం మండలం.7. పాగల సంపత్ రెడ్డి (52) -- తండ్రి: నర్సింహారెడ్డి, నివాసం: చింతలపల్లి గ్రామం, శంకరపట్నం మండలం.కేసులో మరో ఇద్దరు నిందితులు: ఎం.డి. వాహిద్, రవికుమార్. వీరి వివరాలు, పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.ఈ మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ జి. శ్రావణ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై పి. గౌతమ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలతో ఎండిపోతున్న పంటలు!

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో రైతులకు తీరని నష్టం

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి: బీఆర్ఎస్

మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్రావు



లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 15: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తరచూ విద్యుత్ కోతలు విధించడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్రావు విమర్శించారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో ప్రభుత్వం విఫలమవడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమనగల్లులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగు కోసం అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టిన రైతులు విద్యుత్ కోతల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని అర్జున్రావు పేర్కొన్నారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే రైతులు కోలుకోలేని నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ను నిరంతరాయంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించకుండా ప్రకృతి వైపరీత్యాలను సాకుగా చూపడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎల్ నినో ప్రభావం ఉంటుందని ముందుగానే తెలిసినప్పుడు, అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరా, నిల్వల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని, కాలిపోయిన వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లను ప్రభుత్వ ఖర్చుతో మరమ్మతు చేయించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అర్జున్రావు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే రైతాంగం తరపున పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, అనంతుల సైదులు గౌడ్, పరమేష్, రాముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుల్ల రాంరెడ్డి

లలితాదేవి అలంకారంలో
దర్శనమిచ్చిన వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

వాసవీ ఆలయంలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి పూజలు

ప్రత్యేక హోమాలు, పూజల్లో పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు








లోకల్ గైడ్ ఆమనగల్లు: అక్టోబర్ 15 : ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితాదేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. సకల శుభాలను ప్రసాదించే తల్లిగా లలితాదేవిని భక్తులు ఆరాధిస్తారు. అమ్మవారి అనుగ్రహంతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని భక్తులు ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి రమేష్, బిక్కుమాండ్ల రమేష్ దంపతులు ఆధ్వర్యంలో హోమ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పూజారులు దినేష్ శర్మ, శివ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కృష్ణయ్య, నరసింహ, డాక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్, కుమారస్వామి, అరవింద్, స్వాములు రవి, బొజ్జ నరసింహ, ఉప్పల శ్యామ్, చిత్తనూరి శ్యామ్, ఎల్గూరి ఉదయ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

స్వయంకృషితోనే యువత ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా





లోకల్ గైడ్ కడ్తాల్/ఆమనగల్లు: చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు స్వయంకృషి, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కడ్తాల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీనరసింహ చికెన్ సెంటర్, మక్తమాదారం గేటు వద్ద ఏర్పాటు చేసిన జనరల్ స్టోర్‌ను గంప వెంకటేష్ గుప్తా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వ్యాపార నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటంతో పాటు, తమకు ఉన్న నైపుణ్యాలు, ఆసక్తికి అనుగుణంగా వ్యాపారాలు, స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని అన్నారు. నిరుద్యోగ యువత స్వయంకృషి, క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేస్తే విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలతో ప్రారంభించి, క్రమంగా వాటిని పెద్ద సంస్థలుగా అభివృద్ధి చేసుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. యువత ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి తమ కాళ్లపై తాము నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్, నరసింహ గౌడ్, ఉపసర్పంచులు శ్రీనివాస్ గౌడ్, పాండు నాయక్, ఆమనగల్లు కౌన్సిలర్ ఎనుముల రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, మాజీ ఎంపీటీసీ చంద్రమౌళి, జహంగీర్ అలీ, మాజీ వార్డు సభ్యుడు హెచ్.ఆర్. మహేష్, యువజన విభాగం అధ్యక్షుడు అంజి, రాములు యాదవ్, భీమ్లా నాయక్, శ్రీకాంత్ యాదవ్, జగదీష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, గొర్ల వంశీ, కిరణ్ గౌడ్, శేఖర్ గౌడ్, సుదర్శన్ యాదవ్, తిరుపతిరెడ్డి, సాయిబాబా చారి, రాయకంటి, సురేష్, గూడూరు జంగారెడ్డి, గూడూరు శేఖర్ రెడ్డి, రాములు గౌడ్, యాదయ్య గౌడ్, బాల్‌రాజ్, చెన్నకేశవ, అండేకార్ రమేష్, బాలకృష్ణ, వెంకటేష్ తదితర స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ పిలుపు



లోకల్ గైడ్ తలకొండపల్లి, అక్టోబర్ 15 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల ఓటు కీలకమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు విలువను గుర్తించి నమోదు ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అర్హత కలిగిన వారు నిర్దేశిత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కృష్ణ సూచించారు. నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, అర్హులందరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ఓటరు నమోదుకు అర్హతలు 2023 నవంబర్ 1వ తేదీ నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత పూర్తి చేసిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ లేదా వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల పరిధిలో నివసించే అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు. నమోదు గడువు, కావాల్సిన పత్రాలు పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 28న ప్రారంభమై, నవంబర్ 6వ తేదీతో ముగియనుందని వెల్లడించారు. దరఖాస్తు సమయంలో పుట్టిన తేదీ వివరాలు, డిగ్రీ పూర్తి చేసిన తేదీ, ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు వివరాలు, పాస్‌పోర్టు పరిమాణంలోని ఫొటో, డిగ్రీ ధ్రువపత్రం ప్రతితో పాటు ఫోన్ నంబరు, ఈ-మెయిల్ చిరునామా, ఇంటి నంబరుతో కూడిన నివాస చిరునామా వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించి గతంలో ఓటరుగా నమోదు చేసుకున్న వారు కూడా తాజా అధికారిక సూచనలను పరిశీలించి, అవసరమైన మేరకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన పట్టభద్రులు ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా ముందుగానే తమ వివరాలను పరిశీలించుకోవాలని డిగ్రీ కృష్ణ విజ్ఞప్తి చేశారు.దరఖాస్తు వెబ్‌సైట్:క్ష్జూం://ఎవశీంవతీఎం౽.వశ్రీఘఅస్ఘుఱు.స్ఘశీఒ.అఅ/మీజ/ఖీశీతీఎ18.ఘంజూఇ గమనిక: నమోదు తేదీలు, అర్హతలు, గతంలో నమోదైన ఓటర్లకు వర్తించే నిబంధనలను దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక ఎన్నికల వెబ్‌సైట్‌లో నిర్ధారించుకోవాలి.

ఆదిభట్లలో బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు

200 గజాల్లోనే 5 అంతస్తుల భవనాలు..

గాలికొదిలేసిన నిబంధనలు!

'టౌన్ ప్లానింగ్' నిద్రమత్తు.. మామూళ్ల మత్తులో అధికారులు



ఇబ్రహీంపట్నం/ఆదిభట్ల, అక్టోబర్ 14 (లోకల్ గైడ్) : రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల దందా యథేచ్ఛగా సాగుతోంది. నిబంధనలను తుంగలో తొక్కుతూ కొందరు బిల్డర్లు ఇష్టారాజ్యంగా భవనాలు నిర్మిస్తుండగా, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా 200 గజాల విస్తీర్ణం గల స్థలాల్లోనే గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి నాలుగైదు అంతస్తులు నిర్మిస్తుండడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సెట్‌బ్యాక్‌లు లేవు.. పార్కింగ్ ఊసే లేదు..!నిబంధనల ప్రకారం భవనం చుట్టూ వదలాల్సిన కనీస స్థలం (సెట్‌బ్యాక్స్), అగ్నిమాపక రక్షణ చర్యలు, పార్కింగ్ వసతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కేవలం జీం1 లేదా జీం2 అనుమతులు తీసుకుని, ఆపై యథేచ్ఛగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ తరహా నిర్మాణాల వల్ల భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు జరిగితే ఫైరింజన్లు సైతం లోపలికి వచ్చే దారి లేని పరిస్థితి నెలకొంది.

అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి

నిర్మాణం పునాది దశలో ఉన్నప్పటి నుంచే పర్యవేక్షించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడం, నోటీసులు ఇవ్వకపోవడం వెనుక భారీగా 'నజరానాలు' చేతులు మారాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. సామాన్యుడు చిన్న రేకుల షెడ్డు వేసుకుంటే నిమిషాల్లో వాలిపోయే యంత్రాంగం, నిబంధనలకు విరుద్ధంగా ఆకాశాన్నంటుతున్న భారీ భవనాలను ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

సమగ్ర విచారణ జరపాలి: స్థానికుల డిమాండ్

ఆదిభట్ల మున్సిపాలిటీలో సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని, సమగ్ర విచారణ చేపట్టి అనుమతుల వివరాలను బహిర్గతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను తక్షణమే సీజ్ చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన బిల్డర్లపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుబాటులో ఉందా

వైద్యుల ఖాళీల నుంచి మందుల లభ్యత వరకు సమగ్ర సమీక్ష అవసరం.. పరీక్షల కోసం నిరీక్షణకు తెరపడేదెప్పుడు జిల్లా ఆసుపత్రుల పనితీరుపై జవాబుదారీతనం ఏది

సంపాదకీయం: వనం రామకృష్ణ,

ఉత్తమ సీనియర్ జర్నలిస్ట్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి. ప్రజారోగ్యం ఏ రాష్ట్ర అభివృద్ధికైనా కీలకమైన ప్రమాణం. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన వైద్య ఆధారం. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స ఖర్చులు భరించలేని కుటుంబాలకు ప్రభుత్వ వైద్య వ్యవస్థ భరోసా కల్పించాలి. అయితే భవనాలు నిర్మించడం, పడకలు పెంచడం, ఆధునిక పరికరాలు ఏర్పాటు చేయడం మాత్రమే ప్రజారోగ్య వ్యవస్థ విజయానికి కొలమానం కాదు. అవసరమైన సమయంలో వైద్యుడు అందుబాటులో ఉండటం, మందులు ఉచితంగా లభించడం, పరీక్షలు సకాలంలో జరగడం, అత్యవసర రోగులకు తక్షణ చికిత్స అందడమే అసలైన ప్రమాణాలు. తెలంగాణలో ప్రభుత్వ వైద్య సేవల పనితీరును ఈ కోణంలో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. వైద్యుల నియామకాల ప్రకటనలు, కొత్త పరికరాల కొనుగోళ్లు, ఆసుపత్రుల అభివృద్ధికి కేటాయించిన నిధుల వివరాలతోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని నిర్ధారించలేం. జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలి. వైద్య సిబ్బంది లభ్యత, మందుల నిల్వలు, రోగ నిర్ధారణ పరీక్షలు, నిరీక్షణ సమయం, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై తాజా అధికారిక గణాంకాలను ప్రజల ముందుంచాలి.

వైద్యుల ఖాళీలు.. చికిత్సపై ప్రభావమెంత

2026 సెప్టెంబరు 10న శాసనమండలిలో వెల్లడైన ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం, ప్రభుత్వ బోధనా, ద్వితీయ స్థాయి ఆసుపత్రుల్లో 7,515 మంజూరైన వైద్య పోస్టులకు గాను 2,238 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే దాదాపు 30 శాతం పోస్టులు భర్తీ కాలేదు. అంతకుముందు, 2026 మార్చి 23న శాసనమండలిలో వెల్లడించిన మరో గణాంకం ప్రకారం, రాష్ట్రంలోని నాలుగు అంచెల ప్రభుత్వ వైద్య వ్యవస్థలో 14,633 మంజూరైన వైద్య పోస్టులకు గాను 9,008 మంది పనిచేస్తుండగా, 5,625 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇది సుమారు 38.4 శాతం ఖాళీలకు సమానం.ఈ రెండు గణాంకాలు వేర్వేరు ఆసుపత్రుల పరిధులకు సంబంధించినవి. అందువల్ల వాటిని ఒకే గణాంక శ్రేణిగా పరిగణించి నేరుగా పోల్చడం సరికాదు. అయితే ప్రభుత్వ వైద్య వ్యవస్థలో సిబ్బంది లభ్యతను సమగ్రంగా సమీక్షించాల్సిన అవసరాన్ని ఇవి సూచిస్తున్నాయి.వైద్యుల కొరత ఉంటే ఓపీ సేవలు, ఇన్‌పేషెంట్ పర్యవేక్షణ, అత్యవసర చికిత్సలు, శస్త్రచికిత్సలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. అనస్థీషియా, రేడియాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి ప్రత్యేక విభాగాల్లో నిపుణుల లభ్యతను విడిగా పరిశీలించాలి. పోస్టుల భర్తీకి ప్రకటనలు ఇవ్వడమే కాకుండా, ఎంపికైన వైద్యులు విధుల్లో చేరారా? ఏ ఆసుపత్రిలో ఎంతమంది అందుబాటులో ఉన్నారు? అనే వివరాలనూ వెల్లడించాలి. ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు 10,000 ఆరోగ్య శాఖ పోస్టులు భర్తీ చేశామని, మరో 7,000కు పైగా పోస్టుల నియామక ప్రక్రియ తుది దశలో ఉందని ప్రకటించినట్లు సమాచారం. అయితే ఈ ప్రకటనను వైద్యుల ఖాళీలన్నీ భర్తీ అయినట్లుగా అర్థం చేసుకోకూడదు. మొత్తం ఆరోగ్య శాఖ పోస్టులు, వైద్యుల పోస్టులు వేర్వేరు కేటగిరీలు. నియామక ప్రక్రియ పూర్తయిన పోస్టులు, వాస్తవంగా విధుల్లో చేరిన సిబ్బంది వివరాలను వేరుగా ప్రకటించాలి.

ఆధునిక పరీక్షలు.. పరికరాలున్నాయా, సేవలు అందుతున్నాయా?

రోగ నిర్ధారణలో ఎంఆర్ఐ, సీటీ స్కాన్, అల్ట్రాసౌండ్ వంటి పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయి. 2026 సెప్టెంబరులో వెల్లడైన ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం, తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రుల నెట్‌వర్క్‌లో తొమ్మిది ఎంఆర్ఐ యంత్రాలు ఉండగా, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 29 జిల్లాలకు ప్రభుత్వ నిర్వహణలో ఎంఆర్ఐ సదుపాయం లేదని పేర్కొనబడింది. ఈ యంత్రాలు ఎనిమిది ప్రభుత్వ సంస్థల్లో, నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్నట్లు సమాచారం. మరో తొమ్మిది ఎంఆర్ఐ, ఎనిమిది సీటీ స్కాన్ యంత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడ కీలకమైన ప్రశ్న యంత్రాల సంఖ్యతోనే ముగియదు. ఒక జిల్లాలో ప్రభుత్వ ఎంఆర్ఐ సదుపాయం లేకపోతే రోగులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమిటి? సమీప ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతున్నారా? ప్రైవేటు కేంద్రాల్లో పరీక్షలు చేయించుకునే రోగులకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందుతోందా? అత్యవసర కేసుల్లో పరీక్షల ఆలస్యాన్ని నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు పరికరం కొనుగోలు చేయడం ఒక అంశమైతే, దాన్ని నిరంతరం పనిచేయించడం మరో అంశం. శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారా? యంత్రాలు మరమ్మతులకు గురైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉన్నాయా? పరీక్షల నివేదికలు ఎన్ని గంటల్లో లేదా రోజుల్లో అందుతున్నాయి? సాధారణ రోగులు, అత్యవసర కేసుల నిరీక్షణ సమయం ఎంత? ఈ వివరాలను ఆసుపత్రుల వారీగా వెల్లడించాలి. ప్రకటించిన పరికరాల కొనుగోలు, సరఫరా, స్థాపన, పరీక్షల ప్రారంభం అనే నాలుగు దశల పురోగతిని కూడా వేరుగా చూపాలి.

ఉచిత మందులు.. రోగులకు పూర్తిస్థాయిలో అందుతున్నాయా?



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్య పరీక్షల అనంతరం అవసరమైన మందులు అక్కడే లభిస్తేనే చికిత్స ఖర్చు తగ్గుతుంది. మందులు అందుబాటులో లేక బయట కొనుగోలు చేయాల్సి వస్తే, ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడే కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, గర్భిణులు, చిన్నపిల్లలకు నిరంతరంగా మందులు అందడం అత్యంత ముఖ్యం.భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తెలంగాణ ప్రజారోగ్య మౌలిక సదుపాయాలు, వైద్య సేవల నిర్వహణపై రూపొందించిన పనితీరు ఆడిట్ నివేదిక నం. 4/2024ను 2024 ఆగస్టు 2న శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ నివేదిక 2016--17 నుంచి 2021--22 వరకు ఉన్న కాలాన్ని పరిశీలించింది. వైద్య సదుపాయాలు, మందులు, వైద్య పరికరాలు, ఇతర వినియోగ వస్తువులు, మానవ వనరుల లభ్యతను ఆడిట్ పరిధిలోకి తీసుకుంది.అయితే ఈ నివేదికలోని పాత గణాంకాలను 2026 నాటి పరిస్థితిగా పేర్కొనడం సరికాదు. అప్పటి లోపాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? మందుల కొనుగోలు, నిల్వలు, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి మార్పులు వచ్చాయి? తాజా తనిఖీల్లో ఇంకా ఏ సమస్యలు గుర్తించారు? అనే అంశాలను ప్రస్తుత గణాంకాలతో పోల్చాలి.గత మూడు నెలల్లో ఆసుపత్రుల వారీగా ఏ మందులకు కొరత ఏర్పడింది? కొనుగోళ్లలో ఆలస్యానికి కారణాలేమిటి? గడువు ముగిసిన మందులు ఉన్నాయా? మందులు బయట కొనుగోలు చేయాల్సి వచ్చిందని ఎన్ని ఫిర్యాదులు నమోదయ్యాయి? కొరత ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయ మందులు అందిస్తున్నారా? ఈ వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.ఒక రోజు తాత్కాలికంగా మందు అందుబాటులో లేకపోవడం, నెలల తరబడి సరఫరా నిలిచిపోవడం ఒకే స్థాయి సమస్యలు కావు. కొరత తీవ్రత, వ్యవధి, ప్రభావితమైన రోగుల సంఖ్యను వేర్వేరుగా నమోదు చేయాలి. అప్పుడు మాత్రమే సమస్య స్వరూపం స్పష్టమవుతుంది.

రోగుల నిరీక్షణ.. సమయానికీ విలువ ఉంది

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి వైద్యుడిని కలవడానికి, పరీక్షలు చేయించుకోవడానికి, నివేదికలు పొందడానికి, మందులు తీసుకోవడానికి ఎంత సమయం వెచ్చిస్తున్నారనేది సేవల నాణ్యతను అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా రోగుల సగటు నిరీక్షణ సమయంపై తాజా, సమగ్ర అధికారిక గణాంకాలు అందుబాటులో లేకుండా నిర్దిష్ట సమయాన్ని ప్రకటించడం సరికాదు.ఓపీ టోకెన్ తీసుకున్న సమయం నుంచి వైద్యుడిని కలిసే వరకు, పరీక్షలు పూర్తయ్యే వరకు, మందులు పొందే వరకు పట్టే సమయాన్ని నమోదు చేయాలి. వేర్వేరు విభాగాల్లో, వేర్వేరు సమయాల్లో పరిశీలనలు జరిపితేనే అసలు సమస్య ఎక్కడ ఉందో గుర్తించవచ్చు.వైద్యుల కొరతతోపాటు నమోదు ప్రక్రియ, పరీక్షల సామర్థ్యం, సిబ్బంది కేటాయింపు, సాంకేతిక సమస్యలు కూడా నిరీక్షణకు కారణాలు కావచ్చు. అందువల్ల ముందుగానే ఒక కారణాన్ని నిర్ధారించకుండా వాస్తవాలను పరిశీలించాలి. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, అత్యవసర రోగులకు ప్రాధాన్య సేవలు అందుతున్నాయా? వీల్‌చైర్లు, తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సదుపాయాలు ఉన్నాయా? అన్న అంశాలను కూడా పరిశీలించాలి.

జిల్లా ఆసుపత్రుల పనితీరుకు జవాబుదారీతనం అవసరం

కాగ్ నివేదికలోని పట్టిక 2.5 ప్రకారం, 2023 మే నాటికి తనిఖీ చేసిన జిల్లా ఆసుపత్రుల్లో 801 మంజూరైన వైద్య పోస్టులకు గాను 382 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అంటే 419 పోస్టులు, దాదాపు 52 శాతం ఖాళీగా ఉన్నాయి. నర్సింగ్ సిబ్బందిలో 638 పోస్టులకు 397 మంది, ఫార్మసిస్టుల్లో 85 పోస్టులకు 49 మంది పనిచేస్తున్నారు. ఈ వివరాలు టీవీవీపీ పరిధిలోని తనిఖీ చేసిన జిల్లా ఆసుపత్రులకు, అప్పటి పరిస్థితులకు మాత్రమే వర్తిస్తాయి.ఈ గణాంకాలు ప్రస్తుత పరిస్థితిని నిర్ధారించవు. కానీ అప్పట్లో గుర్తించిన సిబ్బంది కొరతపై ఇప్పటివరకు ఏ మేరకు చర్యలు తీసుకున్నారో తెలుసుకోవడానికి ఇవి ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడతాయి. ప్రతి జిల్లా ఆసుపత్రి పనితీరును అంచనా వేయడానికి మంజూరైన, భర్తీ చేసిన, ఖాళీగా ఉన్న పోస్టులు; అందుబాటులో ఉన్న పడకలు, వాటి వినియోగం; పనిచేస్తున్న, మరమ్మతుల్లో ఉన్న పరికరాలు; ఉచిత మందుల లభ్యత; రోజువారీ ఓపీ, ఇన్‌పేషెంట్, అత్యవసర కేసుల సంఖ్య; ఇతర ఆసుపత్రులకు పంపిన రోగుల సంఖ్య, కారణాలు వంటి వివరాలను ఒకే నమూనాలో నమోదు చేయాలి.ఆసుపత్రుల వారీగా పనితీరు నివేదికలను నిర్దిష్ట వ్యవధుల్లో సమీక్షించాలి. లోపాలను గుర్తించడమే కాకుండా, వాటి పరిష్కారానికి బాధ్యత వహించే అధికారులను, అమలు గడువులను నిర్దేశించాలి. ఫిర్యాదుల పరిష్కారంపై సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

ఆరోగ్య శాఖ సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు

1. 2026 అక్టోబరు 15 నాటికి రాష్ట్రంలో మంజూరైన వైద్య పోస్టులు ఎన్ని? పనిచేస్తున్నవారు, ఖాళీలు ఎన్ని

2. జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ సిబ్బంది ఖాళీల వివరాలేమిటి?

3. అనస్థీషియా, రేడియాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో ఎన్ని నిపుణుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి? భర్తీకి గడువు ఏమిటి

4. గత మూడు నెలల్లో ఏ ఆసుపత్రుల్లో ఏ మందులకు కొరత ఏర్పడింది? సరఫరా పునరుద్ధరణకు తీసుకున్న చర్యలేమిటి

ం5. మందులు బయట కొనుగోలు చేయాల్సి వచ్చిందని నమోదైన ఫిర్యాదులు ఎన్ని? వాటిలో ఎన్ని పరిష్కరించారు

6. జిల్లాలవారీగా ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ సదుపాయాలు ఎక్కడ అందుబాటులో ఉన్నాయి

7. రోగుల నిరీక్షణ సమయంపై అధికారిక గణాంకాలు ఉన్నాయా? ఉంటే ఆసుపత్రుల వారీగా వాటిని వెల్లడించగలరా

8. గత ఆరు నెలల్లో ఇతర ఆసుపత్రులకు ఎంతమంది రోగులను పంపించారు? ప్రధాన కారణాలేమిటి

9. ఆసుపత్రుల్లో నమోదైన ఫిర్యాదుల్లో ఎన్ని పరిష్కరించారు? పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని

10. జిల్లా ఆసుపత్రుల పనితీరుపై చివరిసారిగా ఎప్పుడు సమీక్ష నిర్వహించారు? గుర్తించిన లోపాల పరిష్కారానికి తీసుకున్న చర్యలేమిటి

ముగింపు: వైద్య సేవలే ప్రభుత్వ పనితీరుకు అసలు ప్రమాణం

ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును భవనాల సంఖ్యతోనో, పడకల పెంపుతోనో, నియామకాల ప్రకటనలతోనో మాత్రమే అంచనా వేయలేం. అవసరమైన సమయంలో వైద్యుడు అందుబాటులో ఉండటం, పరీక్షలు సకాలంలో జరగడం, మందులు ఉచితంగా లభించడం, అత్యవసర రోగులకు ఆలస్యం లేకుండా చికిత్స అందడమే ప్రజారోగ్య వ్యవస్థ విజయానికి అసలు ప్రమాణాలు.వైద్య సేవల్లో ఎక్కడ లోపం ఉన్నా దాన్ని గుర్తించి సరిదిద్దేందుకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ, అమలు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకలకుర్తి రాంరెడ్డి

పీఎన్‌టీ కాలనీలో రూ.2.1 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాలనీ మౌలిక వసతుల కల్పనకు కృషి -- ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్





గండిపేట, అక్టోబర్ 15 (లోకల్ గైడ్): ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 121వ డివిజన్ పీఎన్‌టీ కాలనీలోని ఏ, సీ బ్లాక్‌లలో రూ.2.1 కోట్ల నిధులతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కాలనీల్లో రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావ పాపయ్య యాదవ్, కృష్ణారెడ్డి, రామదాసు, నదీమ్, సుమన్ గౌడ్, రాజు యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మల్కారం రేడియల్ రోడ్ నిర్వాసితులకు ఊరట: పట్టా. అసైన్డ్ భూముల రైతులకు 800 గజాల చొప్పున కేటాయింపునకు సానుకూలత

శంషాబాద్, (లోకల్ గైడ్): రేడియల్ రోడ్ నిర్మాణంలో భాగంగా మాల్కారంలో భూములు కోల్పోతున్న రైతుల సమస్యకు సానుకూల పరిష్కారం లభించింది. పట్టా భూములు కోల్పోయిన రైతులతో పాటు అసైన్డ్ భూములున్న రైతులకు కూడా న్యాయం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవ చూపారు. ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపిన ఆయన రైతులకు సానుకూలమైన వాతావరణంలో పట్టా, అసైన్డ్ భూములున్న ప్రతి రైతు కుటుంబానికి 800 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించేలా ప్రభుత్వం ద్వారా సానుకూల ఫలితాన్ని సాధించారు. ఈ సమస్యను విజయవంతంగా పరిష్కరించినందుకు రైతులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత రైతులకు ఎకరానికి రూ.35 లక్షల పరిహారం ఇవ్వాలి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ



చర్ల, లోకల్ గైడ్ న్యూస్ : సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ.35 లక్షల నష్టపరిహారం చెల్లించడంతో పాటు, బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎకరానికి కేవలం రూ.20 లక్షల పరిహారం చెల్లించాలనే ప్రభుత్వ నిర్ణయం తమకు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు రైతులతో కలిసి చర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలోని రైతు వేదికలో అధికారులు నిర్వహించిన రైతు సదస్సులో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడారు. సత్యనారాయణపురం, ఆర్.కొత్తగూడెం, కుదునూరు, దేవరపల్లి గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ.20 లక్షల పరిహారం మాత్రమే ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న సీతారామ ప్రాజెక్టు కారణంగా భూములను కోల్పోతున్నాడని, భూములపై ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో రైతులకు ఎకరానికి రూ.30 లక్షల పరిహారం చెల్లిస్తూ, చర్ల మండలంలో మాత్రం రూ.20 లక్షలు ఇవ్వడం వివక్షాపూరితమని విమర్శించారు. ఈ విధానాన్ని ప్రభుత్వం వెంటనే మార్చుకుని బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి రూ.35 లక్షల నష్టపరిహారం చెల్లించి, బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రైతులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ముసలి సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫెడరేషన్ (ఏఐటీఎఫ్) డివిజన్ నాయకులు గొంది మొయిన్న, పలువురు రైతులు పాల్గొన్నారు.

న్యూరోఎండోస్కోపీ, రోబోటిక్ న్యూరోసర్జరీతో మెరుగైన వైద్య సేవలు

యశోద హాస్పిటల్స్ వైద్యులు డా. కృష్ణ తేజ్ రెడ్డి



లోకల్ గైడ్(15అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి): మెదడు, వెన్నెముక సమస్యలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని యశోద సెంటర్ ఫర్ న్యూరోఎండోస్కోపీ అండ్ రోబోటిక్ న్యూరోసర్జరీ వైద్యులు డా. కృష్ణ తేజ్ రెడ్డి తెలిపారు. గురువారం కామారెడ్డిలోని యశోద హాస్పిటల్స్ బ్రాంచిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యూరోఎండోస్కోపీ, రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ, అధునాతన ఇమేజింగ్ సాంకేతికతలతో సంక్లిష్టమైన నాడీ సంబంధిత వ్యాధులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్‌లోని తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా అత్యాధునిక వైద్య విధానాలతో రోగులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మెదడు కణితుల శస్త్రచికిత్సలో ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐ సాంకేతికత ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శస్త్రచికిత్స సమయంలోనే కణితి తొలగింపు స్థాయిని అంచనా వేస్తూ, మెదడులోని కీలక భాగాలకు హాని కలగకుండా సురక్షితంగా చికిత్స అందించేందుకు ఈ విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. మందులతో నియంత్రణలోకి రాని మూర్ఛవ్యాధికి రోబోటిక్ సహాయంతో నిర్వహించే శస్త్రచికిత్సతో పాటు వివిధ ఆధునిక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అలాగే, తీవ్రమైన ముఖ నొప్పికి కారణమయ్యే ట్రైజెమినల్ న్యూరల్జియా సమస్యకు ఎండోస్కోపిక్ మైక్రోవాస్కులర్ డికంప్రెషన్ విధానం ద్వారా దీర్ఘకాలిక ఉపశమనం కల్పించే అవకాశం ఉందన్నారు. ఈ విధానంలో ఇప్పటివరకు 110 కేసులను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ట్రైజెమినల్ న్యూరల్జియాపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అక్టోబర్ 7న ప్రపంచ ట్రైజెమినల్ న్యూరల్జియా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక క్లినిక్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. నాడీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న కామారెడ్డి, పరిసర జిల్లాల ప్రజలు యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవలను వినియోగించుకోవాలని డా. కృష్ణ తేజ్ రెడ్డి సూచించారు.

ఈ సమావేశంలో కామారెడ్డి యశోద హాస్పిటల్స్ బ్రాంచ్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వికారాబాద్‌లో ఆటోమేటెడ్ ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటు చేయాలి: 'వాట్' డిమాండ్

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు వైబ్రెంట్ అడ్వకేట్స్ అసోసియేషన్ సన్నాహాలు

ట్రాఫిక్ సమస్యలతో విద్యార్థులు, ప్రజల ఇబ్బందులు

శాశ్వత పరిష్కారం లభించే వరకు పోరాటం ఆపేది లేదు: వికారాబాద్ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్. బస్వరాజ్ పటేల్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో (అక్టోబర్ 15) : వికారాబాద్ పట్టణంలో నిరంతరం పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టి, ప్రజల ప్రాణరక్షణే ధ్యేయంగా ఆటోమేటెడ్ ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను తక్షణమే ఏర్పాటు చేయాలని వైబ్రెంట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (వి ఏ ఏ టి) వికారాబాద్ జిల్లా యూనిట్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సంఘ ముఖ్య ప్రతినిధి బృందం సమావేశమై, గౌరవనీయ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారికి సమర్పించాల్సిన సమగ్ర వినతిపత్రాన్ని పూర్తి స్థాయిలో సిద్ధం చేసింది. కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణకు నిర్ణయం గతంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్.పి.) గారికి అందించిన వినతిపత్రం కొనసాగింపుగా, త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ వినతిపత్రం ద్వారా క్రింది ప్రధాన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు: పరిపాలనా అనుమతులు: పట్టణంలోని అత్యంత ప్రమాదకరమైన, ప్రధాన కూడళ్ల వద్ద ఆధునిక ఎలక్ట్రానిక్ ట్రాఫిక్ సిగ్నళ్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలి. బడ్జెట్ కేటాయింపులు: సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన తగిన బడ్జెట్‌ను కేటాయించాలి. ఇలాంటి శాఖల సమన్వయం: సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య తగిన సమన్వయాన్ని కల్పించి పనులను వేగవంతం చేయాలి. ప్రజా భద్రతే మా ప్రాధాన్యత: ఎన్. బస్వరాజ్ పటేల్ ఈ సందర్భంగా వైబ్రెంట్ అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్. బస్వరాజ్ పటేల్ సమావేశంలో పాల్గొన్న ఈ సమావేశంలో వికారాబాద్ అడ్వకేట్ల బృందం అధ్యక్షులు శ్రీ ఎన్. బస్వరాజ్ పటేల్‌తో పాటు సంఘ నాయకులు: శ్రీ వెంకట్ రెడ్డి అడ్వకేట్ శ్రీ మోహన్ రాథోడ్ అడ్వకేట్ శ్రీ ఫిరంగి జనార్ధ అడ్వకేట్ అడ్వకేట్ కె. పరమేశ్ అడ్వకేట్ అడ్వకేట్ శ్రీ ఈశ్వర్ రెడ్డి అడ్వకేట్ అడ్వకేట్ శ్రీమతి సుమలత అడ్వకేట్, అడ్వకేట్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణన కోసం రాష్ట్రాల వారీగా కులాల జాబితాలు, ప్రత్యేక కోడింగ్ అమలు చేయాలి .

బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం, నల్లగొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్.

భారత రాష్ట్రపతికి జిల్లా కలెక్టర్ ద్వారా బి సి ఐ ఎఫ్ నల్గొండ జిల్లా ప్రతినిధుల వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : దేశంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, వెనుకబడిన వర్గాలకు సంక్షేమ ఫలాల సముచిత పంపిణీ సాధించాలంటే సమగ్రంగా, పారదర్శకంగా కులగణన నిర్వహించాలని కోరుతూ బీసీఇంటలెక్చువల్స్ ఫోరం , నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో గురువారం భారత రాష్ట్రపతి కి నల్గొండ జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని బి సి ఐ ఎఫ్ నల్గొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేషనల్ క్యాస్ట్ సర్వే పోరాట కమిటీ , బీసీఐఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు ల పిలుపు మేరకు సమర్పించిన ఈ వినతిపత్రంలో, ప్రస్తుత జనగణన ప్రక్రియలో అవసరమైన మార్పులు చేసి, వెనుకబడిన తరగతులకు సరైన ప్రాతినిధ్యం, ప్రత్యేక గుర్తింపు కల్పించాలని కోరారు. ప్రస్తుత జనగణన ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని ,కులాల వివరాలను సమగ్రంగా నమోదు చేసేందుకు అవసరమైన మార్పులు చేసిన అనంతరం జనగణన ప్రక్రియను తిరిగి ప్రారంభించాలని. ఓబీసీ/ బీసీలకు లకు ప్రత్యేక కులాల డ్రాప్‌డౌన్ మెనూ ఏర్పాటు చేయాలని ,జనగణన షెడ్యూల్‌లోని ప్రశ్న నంబర్ 10లో వెనుకబడిన తరగతుల వివరాలను స్పష్టంగా నమోదు చేసే విధంగా తగిన మార్పులు చేయాలని , రాష్ట్రాల వారీగా గుర్తింపు పొందిన కులాల జాబితాలను అందుబాటులో ఉంచాలని, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని , ఎస్సీ, ఎస్టీ, బీసీ/ఓబీసీ వర్గాలకు చెందిన కులాల వివరాలు తప్పులు, పునరావృతాలు, వర్గీకరణలో గందరగోళం లేకుండా నమోదు చేసేందుకు ప్రత్యేక కోడింగ్ విధానాన్ని అమలు చేయాలని.కులాల వారీగా సమగ్ర గణాంకాలను వెల్లడించలని, జనగణన అనంతరం సేకరించిన కులాల వారీ వివరాలను పారదర్శకంగా ప్రకటించేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని. బీసీ, ఎస్సీ, ఎస్టీ ,వర్గాలకు సంబంధించిన కచ్చితమైన జనాభా గణాంకాలు అందుబాటులో ఉంటేనే విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, ఆర్థిక వనరుల పంపిణీ వంటి అంశాల్లో సముచిత విధానాలను రూపొందించడానికి వీలవుతుందని ప్రతినిధులు పేర్కొన్నారు.కులగణన అనేది కేవలం జనాభా లెక్కింపు మాత్రమే కాకుండా, వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి, రాజ్యాంగబద్ధమైన హక్కులు సామాజిక న్యాయ లక్ష్యాలను సాధించడానికి ఉపయోగపడే కీలకమైన ప్రక్రియ అని తెలిపారు.అందువల్ల, రాష్ట్రాల వారీగా కులాల జాబితాలు, ప్రతి కులానికి ప్రత్యేక కోడ్, కులాల వారీ గణాంకాల ప్రచురణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని, ప్రస్తుత జనగణన ప్రక్రియను అవసరమైన మార్పులతో పునఃప్రారంభించేలా కేంద్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని భారత రాష్ట్రపతి ని వినతిపత్రం ద్వారా కోరినట్లు బ్యాంక్ నల్గొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కలెక్టర్ కు సమర్పించిన వినతిపత్రం ప్రతిని రాష్ట్రపతి కార్యాలయానికి మెయిల్ ద్వారా కూడా పంపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసిఐఎఫ్ బాధ్యులు చామల చంద్రశేఖర్, ఎం ఏ కరీం, శిరసవాడ చంద్రం, తిరందాసు రాందాసు, బ్రహ్మచారి, గోవర్ధన్, మెండె శేఖర్, మాదగాని శంకరయ్య, సీతారాములు, సికిలంపట్ల శ్రీనివాస్, బొమ్ము కృష్ణయ్య, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు అధిక ఆదాయం

భూమి, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 15 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్, టమోటా తోటలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి, పంటల సాగు విధానం, దిగుబడులు, రైతులకు లభిస్తున్న ఆదాయాన్ని పరిశీలించారు. మొదటగా రైతు అర్జున్ రావు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతు తన అనుభవాలను వివరిస్తూ, సంప్రదాయ వరి సాగుతో పోలిస్తే ఆయిల్‌పామ్ సాగు ద్వారా మెరుగైన ఆదాయం పొందుతున్నానని, ఈ పంట సాగు పట్ల సంతృప్తిగా ఉన్నానని తెలిపారు. అనంతరం శివాయిపల్లి గ్రామంలో రైతు గురువా రెడ్డి సాగు చేస్తున్న టమోటా తోటను కలెక్టర్ పరిశీలించారు. టమోటా సాగు ద్వారా వరి పంట కంటే అధిక ఆదాయం పొందుతున్నానని, ప్రత్యామ్నాయ పంటల సాగు తనకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుస్తోందని రైతు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం, సాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రాబోయే యాసంగి పంట కాలంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని, అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్‌పామ్, టమోటా వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును పరిశీలించాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి జ్యోతి, ఉద్యాన శాఖ అధికారి సుమన్, ఉద్యాన విస్తరణ అధికారి బాపురెడ్డి, హిందుస్థాన్ యూనిలీవర్ సంస్థ నిర్వాహకులు చంద్రబాబు, సీనియర్ నిర్వాహకులు శ్రీనివాస్, ఆయిల్‌పామ్ సిబ్బంది హిమకుమార్, అరుణ్, మురళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



లోకల్ గైడ్(15అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును పొందాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురువారం రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలోని 160వ పోలింగ్ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు, అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేర్లు లేని వారు ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటర్ల జాబితాలో తమ పేర్లు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పేర్లు, ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, మార్పులు లేదా చేర్పులు అవసరమైనా సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, మండల ప్రత్యేక అధికారి అపర్ణ, హార్టికల్చర్ అధికారి జ్యోతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూర్యజి, డివిజన్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్పంచులు సంధ్య, బాబుతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మర్కల్‌లో విషాదం.. రామ్‌రెడ్డి మృతికి జాజాల సురేందర్ సంతాపం

మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు పరామరచ



లోకల్ గైడ్ (15అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన దొకూరి రామ్‌రెడ్డి అకాల మరణం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మృతి విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం మర్కల్ గ్రామంలోని రామ్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామ్‌రెడ్డి మృతి పట్ల జాజాల సురేందర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి కలిగిన నష్టంపై విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామ్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించారు.

ఎండిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



లోకల్ గైడ్ (15అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : రాష్ట్రంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఎండిపోయి నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు గంప గోవర్ధన్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యుత్ సరఫరాలో విఫలమైందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యుత్ సరఫరాలో సమస్యలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని గంప గోవర్ధన్ ఆరోపించారు. సమస్యలను పరిష్కరించకుండా అధికారులను బెదిరించడం, సస్పెండ్ చేయడం వల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రభుత్వ విధానాలు, ముందస్తు ప్రణాళికలో లోపాలను సరిదిద్దుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించామని గంప గోవర్ధన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 7 వేల మెగావాట్ల నుంచి 20 వేల మెగావాట్ల స్థాయికి పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాలను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సాగునీరు, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు ఆరు నుంచి ఏడు గంటలకే విద్యుత్ సరఫరా పరిమితమవుతోందని, దీంతో రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని గంప గోవర్ధన్ ఆరోపించారు. విద్యుత్ అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు జనరేటర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మాచారెడ్డి ప్రాంతంలోనూ కొందరు రైతులు జనరేటర్ల సాయంతో పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.విద్యుత్ సమస్యలపై రైతులు సబ్‌స్టేషన్ల వద్దకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఆదిలాబాద్‌లో రైతులు వినూత్న రీతిలో నిరసన తెలిపిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రైతుల సమస్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు రికార్డులు లేకుండా బయటకు వెళ్లిందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని గంప గోవర్ధన్ డిమాండ్ చేశారు. విద్యుత్ రంగానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గంప గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు, ఇకపై పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి రైతుల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కుంబాల రవియాదవ్, మీర్జా హఫీజ్ బేగ్, తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి బట్టపూతుల మోహన్ కుమార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన బట్టపోతుల మోహన్ కుమార్ గురువారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శిగా బట్ట పోతుల మోహన్ కుమార్ ను మోహన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 15 (లోకల్ గైడ్): తెలంగాణ ప్రభుత్వం పాత రేషన్ కార్డు స్థానంలో కొత్తగా అందిస్తున్న నూతన కార్డు లే స్మార్ట్ రేషన్ కార్డులు దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 2026న ప్రారంభించింది. దానిలో భాగంగానే చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 20వ వార్డులో గురువారం కౌన్సిలర్ మహమ్మద్ హన్నుబాయి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ వ్యవస్థను ఆధునీ కరించడాని కి, పారదర్శకతను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఎండి బాబా షరీఫ్, ఉడుగు వెంకటేష్ గౌడ్, మహమ్మద్ వహీద్, పాషా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

సంగెం గ్రామంలో వైభవంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు -- పాల్గొన్న మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





సంగెం గ్రామం, కేశంపేట మండలం: షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సబ్‌ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ దుర్గాదేవి పండాల్‌ను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జవాజీ శాంతమ్మ నాగభూషణం గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

(లోకల్ గైడ్ షాద్ నగర్) : షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సబ్‌ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ దుర్గాదేవి మండాల్‌ను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జవాజీ శాంతమ్మ నాగభూషణం గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు పెంపునకు రాజకీయ పార్టీలు సహకరించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఓటరు నమోదు వేగవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.గురువారం ఆయన కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, సర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంకా 2,195 మంది ఓటర్లకు సంబంధించిన ధ్రువపత్రాల పరిశీలన పెండింగ్‌లో ఉందని, వాటిని ఇంటింటికీ వెళ్లి పరిశీలించి శుక్రవారం నాటికి పూర్తి చేయాలని తహసీల్దార్లు, బీఎల్ఓలను ఆదేశించినట్లు తెలిపారు.ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా నుండి తొలగించబడిన వారు తిరిగి ఓటు హక్కు పొందేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.రెండు రోజులపాటు నిర్వహించే ఈ శిబిరాల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు సైతం శిబిరాలలో పాల్గొని సహకరించాలని కోరారు. ఓటర్ల తొలగింపు విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపునకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, నోటీసులు, బీఎల్ఏ నివేదిక తదితర ప్రక్రియలను అనుసరిస్తున్నట్లు తెలిపారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు .పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, కాంగ్రెస్ పార్టీ తరపున ముంతాజ్ అలీ, టిఆర్ఎస్ నుండి బక్క పిచ్చయ్య, ఆమె ఆద్మీ పార్టీ నుండి అన్సారి, బిజెపి తరపున లింగస్వామి, సిపిఎం నుండి నర్సిరెడ్డి, టిడిపి నుండి తేలు అన్న రవి, అద్దంకి రవీందర్ , తదితరులు హాజరయ్యారు.

విద్యా వ్యతిరేక విధానాలపై ఉపాధ్యాయుల సమరశంఖం!

ఈ నెల 17న ఇందిరాపార్క్‌లో సామూహిక నిరాహార దీక్షలు..

ఉపాధ్యాయులు భారీగా తరలిరావాలి: టీఎస్‌యూటీఎఫ్

సింగరేణి మండల కమిటీ పిలుపు



కారేపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్): ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరిచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సంఘాలు పోరుబాట పట్టాయి. విద్యారంగ సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిర్వహించనున్న సామూహిక నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ సింగరేణి మండల కమిటీ పిలుపునిచ్చింది. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) పిలుపు మేరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయొద్దు

ఈ సందర్భంగా నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రాందాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పాత పెన్షన్ పునరుద్ధరించాలి

ఆర్టీఈ చట్టానికి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఎన్‌పీఎస్, యూపీఎస్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. జాతీయ విద్యా విధానం--2020లో ప్రభుత్వ విద్యకు నష్టం కలిగించే అంశాలను ఉపసంహరించుకోవాలని, పాఠశాలల విలీనాలు, మూసివేతలను నిలిపివేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని స్పష్టం చేశారు. ప్రాథమిక పాఠశాలలకు నష్టం కలిగించే జీవో 25ను సవరించాలని, ఉపాధ్యాయులను బోధనా విధులకే పరిమితం చేసి బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు.

వేతనాలు, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

తాత్కాలిక, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను సామాజిక భద్రతతో క్రమబద్ధీకరించాలని, కేజీబీవీ, యూఆర్ఎస్, ఎస్ఎస్, టీడబ్ల్యూ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. తెలంగాణ రెండో పీఆర్సీ నివేదికను తెప్పించి వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్ డీఏలు, బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిదో కేంద్ర వేతన సంఘం సిఫార్సులను అమలు చేయాలని, ఆదాయపు పన్ను స్లాబ్‌లను సవరించి ఉద్యోగులపై పన్ను భారాన్ని తగ్గించాలని కోరారు. అలాగే శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గంలో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని, మోడల్ స్కూళ్లు, గురుకులాలకు 010 పద్దును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

దీక్షలను విజయవంతం చేయాలి

ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న హైదరాబాద్‌లో జరిగే సామూహిక నిరాహార దీక్షల్లో సింగరేణి మండలంలోని ఉపాధ్యాయులు, విద్యావేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు ఫణికుమార్, మండల అధ్యక్షుడు కేవీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బానోత్ మంగీలాల్, ఉపాధ్యక్షులు నాగలక్ష్మి, పవన్ కళ్యాణ్, కోశాధికారి నాగేశ్వరరావు, ఆడిటర్ రాంబాబు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ నాగేశ్వరరావు, కార్యదర్శులు సంతులాల్, శివకోటి, రామారావు, సుజాత, నరేంద్ర, కిరణ్, బాలకృష్ణ, ప్రవంతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి -- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కిషన్ నగర్, చించోడ్, అయ్యవారిపల్లి, వెంకట్ రెడ్డి పల్లి గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు..

గ్రామ పంచాయతీ భవనాలకు భూమిపూజ



(లోకల్ గైడ్ షాద్ నగర్) : షాద్‌నగర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు, రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

కిషన్ నగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

కిషన్ నగర్ గ్రామంలో 1,020 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+వీ=జు+హా) నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో మొదటి విడతలో 43 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో దశలో మరో 10 ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరో 10 ఇళ్లను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కిషన్ నగర్‌లో 48 మహిళా సంఘాలు ఆదర్శవంతంగా పనిచేస్తుండటం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ గ్రామ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.



చించోడ్‌లో రేషన్ కార్డుల పంపిణీ.. బీటీ రోడ్డుకు శంకుస్థాపన

చించోడ్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 2.75 కోట్లతో హెచ్ఎండీఏ నిధులతో మంజూరైన చించోడ్ నుంచి వెంకట్ రెడ్డి పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షాధారిత పంటల సాగు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు. పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా మరో రెండు గంటల విద్యుత్ సరఫరా చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.


అయ్యవారిపల్లిలో గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

అయ్యవారిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. వెంకట్ రెడ్డి పల్లిలో స్మార్ట్ కార్డుల పంపిణీ.. తండాలో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పూసల గడ్డ తండాలో 24 గంటల విద్యుత్ సరఫరాను, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్,పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగారి రవి,తాలూకా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్,సర్పంచులు బాబు నాయక్, నర్సమ్మ, నర్సింహులు, శ్రీనివాస్, రమేష్ నాయక్, శివకుమార్, రామకృష్ణవడ్ల జంగయ్య ,మల్లేష్,చందు నాయక్, నాయకులు ముబారక్ అలీ ఖాన్ ,రాజు,కుమార్ నాయక్, శ్రీధర్ రెడ్డి, అనంతం, ప్రకాష్ గౌడ్, కట్ట వెంకటేష్, భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తిగాపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు!

ఐదవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతుల ప్రత్యేక హోమం,అర్చనలు.. భక్తులకు అన్నదానం



షాద్‌నగర్: దేవీ నవరాత్రుల సందర్భంగా రైతు కాలనీలోని కోట మైసమ్మ ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారగా, అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారి దర్శనం

దేవీ నవరాత్రుల్లో ప్రతి రోజూ అమ్మవారిని ఒక్కో రూపంలో అలంకరించి పూజించడం విశేషం.ఇందులో భాగంగా ఐదవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు.

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అమ్మవారి సన్నిధిలో సంప్రదాయబద్ధంగా హోమం నిర్వహించడంతో పాటు ప్రత్యేక అర్చనలు చేశారు.భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆశీస్సులు పొందారు. నవరాత్రుల సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు భక్తులలో భక్తిభావాన్ని మరింత పెంపొందిస్తున్నాయి.

భక్తులకు అన్నదాన కార్యక్రమం

దేవీ నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.



భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

దేవీ నవరాత్రుల నేపథ్యంలో రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల ప్రతి రోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజించడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ మేలు జరగాలని, సమాజంలో సుఖశాంతులు నెలకొనాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి, ప్రేమలత యుగేందర్, పాలమాకుల చెన్నయ్య,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్లు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,యాదం శేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కాట్న రవీందర్,కాంటెస్టెడ్ కౌన్సిలర్స్ చేరుకు శివ,సలీం, నాయకులు రాందాస్,దినేష్ సాగర్ బుచ్చయ్య నాయక్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి


గీతం లో ఘనంగా ప్రపంచ కూచిపూడి దినోత్సవం..

ఐఐటీ హైదరాబాద్ ను సందర్శించిన గీతం విద్యార్థులు

-నాట్యోత్సవ 2026'తో కూచిపూడి వైభవం చాటిన గీతం విద్యార్థులు, ఐఐటీహెచ్ లో అధునాతన పరిశోధనలు పరిశీలించిన బృందం







పఠాన్ చేరు, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో గురువారం రెండు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రపంచ కూచిపూడి దినోత్సవం – నాట్యోత్సవ 2026, సంస్కృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 'నాట్యోత్సవ 2026' పేరిట ప్రపంచ కూచిపూడి దినోత్సవాన్ని జరుపుకున్నారు. పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం వారసత్వానికి నివాళులు అర్పించారు. ప్రార్థనా గీతంతో మొదలై మంగళంతో ముగిసిన ఈ కార్యక్రమంలో తొమ్మిది మంది విద్యార్థులు బ్రహ్మాంజలి, జతీస్వరం, మురుగ శబ్దం, భామాకలాపం, తరంగం వంటి ప్రదర్శనలు ఇచ్చారు. అభిగ్న మురుగ శబ్దంలో భావ వ్యక్తీకరణ, భామాకలాపంలో సత్యభామగా హర్ష అభినయం ప్రత్యేక ప్రశంసలు అందుకున్నాయి. ముఖ్య అతిథి, నాట్య నివేదన వ్యవస్థాపకుడు గురువు చిరంజయ్ పొద్దార్ మాట్లాడుతూ.. కూచిపూడిలో నైపుణ్యానికి కఠిన శిక్షణ, అంకితభావం అవసరమని, సంప్రదాయ కళల సంరక్షణకు భక్తి కావాలని, తమ గురువు వెంపటి చిన సత్యం చేసిన సేవ అమూల్యమని అన్నారు. ఈ వేడుకల్లో విదుషి అంజు అరవింద్, విద్వాన్ ఆనందు మురళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. "ఐఐటీ హైదరాబాద్ ను సందర్శించిన గీతం విద్యార్థులు" మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో గీతంకు చెందిన 33 మంది విద్యార్థులు, నలుగురు అధ్యాపకులు ఐఐటీ హైదరాబాద్ ను సందర్శించారు. మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాల పనితీరును పరిశీలించారు. స్టీమ్ విద్య, పరిశోధనలపై అవగాహన పెంచడం లక్ష్యం. విద్యార్థులు రోబోటిక్స్ ప్రయోగశాల, సాఫ్ట్ మ్యాటర్, మైక్రోస్విమ్మర్స్ ప్రయోగశాల, ఇన్నోవేషన్ హబ్, కాంక్రీట్ ప్రయోగశాల, విండ్ టన్నెల్ ప్రయోగశాల వంటి ఐదు కేంద్రాలను సందర్శించి అటానమస్ రోబోట్లు, డ్రోన్లు, నీటి అడుగున తనిఖీ వ్యవస్థలు, త్రీడీ ప్రింటింగ్, అధునాతన కాంక్రీట్ సాంకేతికతలు, విండ్ టన్నెల్ పరీక్షలను తెలుసుకున్నారు. ఈ సందర్శన విద్యార్థుల్లో శాస్త్రీయ జిజ్ఞాస, ఆవిష్కరణ, పరిశోధనా ఆలోచనను పెంపొందించింది. ఇందులో అధ్యాపకులు డాక్టర్ కె.మల్లేశ్వరి, టి. రాజ్ ప్రియాంక, డాక్టర్ జ్యోతి రశ్మి నాయక్, డాక్టర్ సౌపర్ణ పాల్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



లోకల్ గైడ్ మరిపెడ, అక్టోబర్ 15 : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురాన్ పురం గ్రామంలోఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్డోర్నకల్ నియోజకవర్గ, మరిపెడ మండలం బుర్హాన్పురం గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా కొలువుదీరిన దుర్గామాతను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు సమర్పించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలపై దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మవారిని దర్శించుకుని సత్యవతి రాథోడ్ ప్రత్యేక పూజలు చేయడం పట్ల స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

AIFDS విద్యార్థి సంఘంలో చేరిక.



లోకల్ గైడ్ (15అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : గతంలో విద్యార్థి సంఘంలో పనిచేసి వ్యక్తిగత కారణాలవల్ల సంఘానికి దూరంగా ఉన్నటువంటి చౌకీ ప్రసాద్ మళ్లీ మాతృ సంస్థలోకి చేరినట్లూ×ఖీణా రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ కందువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఎప్పటికప్పుడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజి లేని సమరశీల పోరాటాలు చేస్తుందని అందుకే విద్యార్థులు యువకులు సంఘంలో చేరుతున్నట్లు ఆయన అన్నారు వారికి సంఘ సిద్ధాంతం ప్రజల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా చేరిన చౌకి ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చి ఆ బాధ్యతలను నా వంతుగా సమస్యలు పరిష్కారం ఉద్యమాలు చేస్తానని అన్నారు నాపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చినటువంటి రాష్ట్ర కేంద్ర కమిటీలకు ధన్యవాదాలు తెలిపారు

జగన్నాధపురం పీహెచ్సీ,

వెంగళరావు నగర్ సబ్సెంటర్లో ఆకస్మిక తనిఖీలు

నిరుపయోగ వస్తువులను నిబంధనల ప్రకారం తొలగించాలి..

డీఎంహెచ్ఓ ఆదేశాలు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లోకల్ గైడ్ న్యూస్ : ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది బాధ్య తాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ తుకారామ్ రాథోడ్ సూచించారు. గురువారం జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ), వెంగళరావు నగర్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల్లోని రికార్డులు, రిజిస్టర్లు, ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రి ప్రాంగణాలు, రోగులు వేచి ఉండే ప్రదేశాలు, గదులు, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమన్వయంతో శ్రమదానం నిర్వహించాలని, శ్రమదానానికి ముందు, అనంతరం తీసిన ఫొటోలను సంబంధిత అధికారులకు పంపించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో చాలాకాలంగా వినియోగంలో లేని వస్తువులు, వ్యర్థ పదార్థాలను గుర్తించి జాబితా సిద్ధం చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అనుమతులు తీసుకుని, వ్యర్థ పదార్థాల నిర్వహణ కమిటీ ద్వారా పారదర్శకంగా వాటిని తొలగించడం లేదా విక్రయించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. రికార్డుల నిర్వహణతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అనంతరం వెంగళరావు నగర్లోని నూతన సబ్సెంటర్ భవనాన్ని డీఎంహెచ్ఓ పరిశీలించారు. భవనానికి చేరుకునే అప్రోచ్ రోడ్డు పరిస్థితిపై సిబ్బందితో చర్చించారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు సహా వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమస్య పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్పొరేటర్తో సమన్వయం చేసుకుని రహదారి సౌకర్యం కల్పించే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, వ్యర్థ పదార్థాల క్రమబద్ధమైన తొలగింపునకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డాక్టర్ మెహర్ ఉన్నిషా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ ఆప్యాయతను పంచే ఆత్మీయుడు,

చిరునవ్వుతో పలకరించే ఆప్తుడు

-పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు

-తెలిపిన మిరియాల రాఘవరావు, యూత్ ఐకాన్ మిరియాల ప్రేతమ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అందరికీ ఆప్యాయతను పంచే ఆత్మీయుడు, అందరినీ చిరునవ్వుతో పలకరించే ఆప్తుడు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, యూత్ ఐకాన్ మిరియాల ప్రీతమ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రజా నాయకుడని కొనియాడారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావించి సేవలందిస్తున్నారని అన్నారు. పేదల పెన్నిధిగా, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పీఏసీ చైర్మన్ గా రాష్ట్ర ప్రజాధనం వృధా కాకుండా పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ లెక్కల్లో పారదర్శకత కోసం కృషి చేస్తున్న తీరు అభినందనీయమని తెలిపారు. గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, మియాపూర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు, పార్కుల అభివృద్ధి విషయంలో ఆయన చూపుతున్న చొరవతో నియోజకవర్గం నూతన రూపు సంతరించు కుంటోందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో, కార్యకర్తలకు అండగా నిలవడంలో ఆరెకపూడి గాంధీ పాత్ర కీలకమని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఆరెకపూడి గాంధీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండి, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజా సేవలో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతమ్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు.


భక్తిశ్రద్ధలతో దుర్గా నవరాత్రి

వేడుకల్లో పాల్గొన్న తుర్కపల్లి కిరణ్మయి

చింతల్--భగత్సింగ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ఉత్సవాలు.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు





కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 లోకల్ గైడ్ ప్రతినిధి : చింతల్--భగత్సింగ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన దుర్గా నవరాత్రి ఉత్సవాలకు తుర్కపల్లి కిరణ్మయి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.దుర్గా నవరాత్రి ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని, అమ్మవారి ఆరాధనతో భక్తుల్లో ఆధ్యాత్మిక చింతన, సానుకూల దృక్పథం పెంపొందుతాయని కిరణ్మయి పేర్కొన్నారు. నవరాత్రి వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను ఒకచోట చేర్చి ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు తనను ఆహ్వానించిన చింతల్--భగత్సింగ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు తుర్కపల్లి కిరణ్మయి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి పవిత్రమైన, దైవికమైన వేడుకల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భక్తుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.దుర్గామాత కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.

ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి

గాంధీకి జన్మదిన సందర్భంగా ఘన సన్మానం

-సీఎం రేవంత్ రెడ్డి ఫోటో, శాలువా, బొకేతో ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు

-తెలిపిన కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బృందం





శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్ ఆరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బృందం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఫోటోను అందజేసి, శాలువా కప్పి, బొకే ఇచ్చి ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ప్రజా నాయకుడని, పీఏసీ చైర్మన్ గా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నారని అన్నారు. ఆరెకపూడి గాంధీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజా సేవలో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వీరేశం గౌడ్, మోహన్ గౌడ్, రవీందర్ రావు, టీఏసీ మెంబర్ బొల్లంపల్లి సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వప్న లోక్ లో ఘనంగా కుంకుమార్చనలు..




(లోకల్ గైడ్ 15అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : కామారెడ్డి పట్టణం దేవునిపల్లిలోని స్వప్నలోక్ కాలనీలో దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా గురువారం కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితుడు శ్రీ హర్షశర్మ మాట్లాడుతూ ప్రతిరోజు భవాని మాత వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు మాలాదారులు, కంకణదారులతో గణపతి పూజ, ప్రత్యేకార్చనలు, నవగ్రహ పూజ, పంచామృత అభిషేకాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా కౌమారీ పూజలు, ప్రత్యేక దీపాలంకరణ, శ్రీ లక్ష్మీ సమేత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు గురువారం కుంకుమ పూజలు, మంగళ హారతి, మహా నివేదన, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఆర్ పాఠశాల యాజమాన్యం కొమిరెడ్డి మారుతి, మాలాధారులు, కంకణదారులు, కార్యవర్గం, కాలనీవాసులు, మహిళా మణులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల, పోస్టు బార్డి.

లోకల్ గైడ్ (15అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీల వివరాలుప్రొఫెసర్: 5 పోస్టులు అసోసియేట్ ప్రొఫెసర్: 14 పోస్టులు అసిస్టెంట్ ప్రొఫెసర్: 20 పోస్టులు సీనియర్ రెసిడెంట్: 18 పోస్టులు వాక్-ఇన్-ఇంటర్వ్యూ వివరాలు తేదీ: 2026 అక్టోబర్ 28 సమయం: ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు వేదిక: ప్రభుత్వ వైద్య కళాశాల, కామారెడ్డి ప్రిన్సిపాల్ కార్యాలయం ముఖ్యమైన సూచనలుఅర్హత కలిగిన అభ్యర్థులు తమ అసలు ధ్రువపత్రాలతో (ఒరిజినల్ సర్టిఫికెట్లు) ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరడమైనది. ఈ నియామకాలకు సంబంధించి ఇతర పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్సైట్ www.gmcka-mareddy.org ను సందర్శించవలసిందిగా సూచించారు.

ధాన్యం కొనుగోలుపై కేంద్రాల ఇన్చార్జులకు శిక్షణ

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి : జీసీసీ డీఎం రామనందం





భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని జీసీసీ డీఎం రామనందం సూచించారు. ధాన్యంలో తేమ శాతాన్ని తనిఖీ చేయడంతో పాటు, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాల ఇన్చార్జులకు ఆదేశించారు. గురువారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జీసీసీ మేనేజర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామనందం మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల పరిధిలోని రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు తీసుకొచ్చినప్పుడు దాని నాణ్యతను పూర్తిస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. తేమ శాతాన్ని సాంకేతిక పద్ధతుల్లో తనిఖీ చేసి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరచాలని స్పష్టం చేశారు. అనంతరం పౌరసరఫరాల శాఖ సాంకేతిక ఇన్చార్జి సతీష్ మాట్లాడుతూ, రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తేమ శాతాన్ని పరీక్షించాలని, ధాన్యం తడిసిందా లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ధాన్యం నాణ్యతను సాంకేతికంగా ఏ విధంగా తనిఖీ చేయాలో పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మేనేజర్లు సమ్మయ్య, ధాన్యం కొనుగోలు కేంద్రాల 30 మంది ఇన్చార్జులు, జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యార్థి దినోత్సవం..

భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళి

-గోపన్నపల్లి శిశుమంగల్ అనాథ ఆశ్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం




శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్నపల్లిలో ఉన్న శిశుమంగల్ అనాథ ఆశ్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ ఏ.పీ.జే.అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..కలాం జయంతిని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరపడానికి కారణం విద్య పట్ల ఆయనకున్న నిబద్ధత, విద్యార్థులతో ఆయన అనుబంధమే అన్నారు. భారత 11వ రాష్ట్రపతిగా, ఐఎస్ఆర్ఓ, డిఆర్డిఓ లలో పనిచేసి, పోఖ్రాన్ అణు పరీక్షల్లో కీలకపాత్ర పోషించి, బాలిస్టిక్ క్షిపణులు, లాంచ్ వెహికల్ టెక్నాలజీ అభివృద్ధిలో విశేష కృషి చేసి మిస్సైల్ మ్యాన్ గా కీర్తి పొందారని, విజన్ 2020 రూపొందించిన దార్శనికుడని కొనియాడారు. వికలాంగులకు కృత్రిమ అవయవాలు, గుండె జబ్బుల వారికి తక్కువ ధరలో స్టెంట్ల తయారీలో ఆయన కృషి మరువలేనిదని, ఆయన గొప్ప మానవతావాది అని అన్నారు. నేటి విద్యార్థులు కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, మద్యపానం, ధూమపానం, మాదకద్రవ్యాలు, సోషల్ మీడియాకు దూరంగా ఉండి, నిత్యం వ్యాయామం, యోగా, మెడిటేషన్, పౌష్టికాహారం, పుస్తక పఠనం, భాషా నైపుణ్యాలు, మంచి చేతివ్రాత అలవర్చుకోవాలని, కలలు కని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిశుమంగల్ అనాథాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, జీవి రావు, శివరామకృష్ణ, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి లో నీటి లీకేజీ

సమస్యను తక్షణమే పరిష్కరించాలి

రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు సూడి అనిల్ రెడ్డి



మహబూబాబాద్ లోకల్ గైడ్ న్యూస్: అక్టోబర్ 15 : తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ డిమాండ్ మహబూబాబాద్ పట్టణ ప్రజలకు, చుట్టుపక్కల గ్రామాల రవాణాకు అత్యంత కీలకమైన రైల్వే అండర్ బ్రిడ్జి (=ఖదీ) లో నిరంతరం జరుగుతున్న నీటి లీకేజీ సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ (=ాణ) పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పార్టీ ప్రతినిధుల బృందం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు సూడి అనిల్ రెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ అలీ మాట్లాడుతూ... గత కొంతకాలంగా అండర్ బ్రిడ్జి పైభాగం, గోడల నుండి వర్షాలు లేకపోయినా నిరంతరం నీరు లీక్ అవుతూ కింద నిలిచిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులు- కింద నాచు పట్టి ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నారని, నిత్యం తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని తెలిపారు. బాటసారుల నరకయాతన: అండర్ బ్రిడ్జి కింద మురికి నీరు నిలిచిపోవడంతో, నడుచుకుంటూ వెళ్లే బాటసారులు ఆ మురికి నీళ్లలోనే నానా అవస్థలు పడుతూ వెళ్లాల్సి వస్తోందని అన్నారు.బ్రిడ్జి కింద నిలిచిన నీటి గుంతల నుండి పెద్ద వాహనాలు వేగంగా వెళ్తుండటంతో, ఆ మురికి నీరు పక్కనే వెళ్లే చిన్న వాహనదారులపై, ద్విచక్ర వాహనదారులపై పడి వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రోగులు ఈ మార్గంలో.ప్రయాణించడానికి నరకయాతన అనుభవిస్తున్నారని, నిరంతర నీటి లీకేజీ వల్ల బ్రిడ్జి పిల్లర్లు బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు తక్షణమే స్పందించి, సాంకేతిక నిపుణులతో లీకేజీని పరిశీలింపజేసి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే, బాధితులతో కలిసి పార్టీ తరపున పెద్ద ఎత్తు న ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సూడి హరీష్ రెడ్డి జిల్లా యువజన జనరల్ సెక్రటరీ అలకుంట్ల ప్రవీణ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇంగే నాగరాజు వరంగల్ జిల్లా అధ్యక్షులు భాను ప్రకాష్ సోషల్ మీడియా బాధ్యులు తాటిపాముల సురేష్ ట్రెజరర్ కొమ్మెర ప్రవీణ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచుపల్లి రెండెడ్డి

పేటలో అంబరాన్నంటిన జాగృతి బతుకమ్మ సంబ రాలు

భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలుద

-- ఆటపాటలతో సందడిగా బతుకమ్మ వేడుకలు





నారాయణపేట, అక్టోబర్ 15: నారాయణపేట జిల్లా కేంద్రంలోని భారంబావి వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వ ర్యంలో నిర్వహించిన బతు కమ్మ సంబరాలు అంబరా న్నంటాయి. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మలను పేర్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్ర మానికి నారాయణపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల రాఘవేందర్ రెడ్డి, తెలంగా ణ జాగృతి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మాధవి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కృష్ణ, తెలంగా ణ జాగృతి మహిళా జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య, మహిళా మండలి అధ్యక్షు రాలు, తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివా స్ తదితరులు హాజరయ్యా రు.ఈ సందర్భంగా మున్సి పల్ చైర్‌పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ మాట్లాడు తూ, మహిళలు పెద్ద ఎత్తు న పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయ వంతం చేయడం సంతో షంగా ఉందన్నారు. తెలంగాణఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ మహిళలకు ఎంతో ప్రత్యేక మైన పండుగ అని, ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. అందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాం క్షలు తెలియజేశారు. తెలంగాణ జాగృతి మహి ళా రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత మాట్లా డుతూ, కవితక్క నాయక త్వంలో తెలంగాణ జాగృతి తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమైందని, రాష్ట్రంలో పలు సామాజిక సమస్యలపై పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నా రు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంస్థ మరింత కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ రక్షణ సేన నారా యణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడు తూ, మహిళలందరికీ బతుకమ్మ, దసరా శుభా కాంక్షలు తెలిపారు. భవి ష్యత్తులో తెలంగాణ జాగృ తి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలో మహిళలు ఎదు ర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పోరా టాలు చేపట్టాలని సూచిం చారు.ఈ వేడుకల్లో మహిళలు సంప్రదాయ బద్ధంగా బతుకమ్మలను అలంకరించి, పూజలు నిర్వహించి, కోలాటాలు, ఆటపాటలతో ఉత్సాహం గా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ను ప్రతిబింబించేలా జరి గిన ఈ సంబరాలు పండుగ వాతావరణాన్ని నెలకొ ల్పాయి.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షు రాలు సంధ్యారాణి. తెలం గాణ జాగృతి జిల్లా అధ్య క్షులు కమ్మరి కృష్ణతెలంగాణ జాగృతి జిల్లా నాయకు లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

దుర్గా మాత కు ప్రత్యేక పూజలు...అన్నదానం



నా రా య ణ పే ట అక్టోబర్ 15: నారాయణపేట జిల్లా కేంద్రంలోని మడి ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో ఈశ్వర్ మందిరంలో ప్రతిష్టించిన దుర్గా భవాని మాత వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు శ్రీనివాస కల్యాణం అంగరంగ వైభవంగా జరిపారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ పెద్దలు,గణేష్ ఉత్సవ సమితి సభ్యులు,వి ఎచ్ పి ,భజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.


పోలీస్ దర్బార్ నిర్వహిం చిన జిల్లా ఎస్పీ వినీత్

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఎస్పీ



నారాయణపేట అక్టోబర్ 15: నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోలీస్ సిబ్బందికి సంబంధించిన సర్వీసు అంశాలు, విధి నిర్వహ ణలో ఎదురవు తున్న సమస్యలు, ఇతర ఇబ్బం దులను ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది తమ సర్వీసుకు సంబంధించిన సమస్యలు, విధి నిర్వహణలో ఎదుర వుతున్న ఇబ్బందులు, విధుల కేటాయింపు తదితర అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా, వాటిని క్షుణ్ణంగా పరిశీ లించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు అవస రమైన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకొని, వాటికి తగిన పరిష్కార మార్గాలను చూపించేందుకు పోలీస్ దర్బార్ ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మూడ్ రిజర్వ్ పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, వారు అందిస్తు న్న సేవలు అభినంద నీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఇదే అంకితభావంతో, క్రమ శిక్షణతో పనిచేస్తూ జిల్లా పోలీస్ శాఖకు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచిం చారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ముఖ్యమైనవని, ప్రతి పోలీస్ సిబ్బంది వాటి ని తప్పనిసరిగా పాటిం చాలని ఎస్పీ స్పష్టం చేశా రు. విధులకు సకాలంలో హాజరుకావడం, ఉన్నతా ధికారుల ఆదేశాలను పాటించడం, అప్పగించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలి పారు. పోలీస్ సిబ్బంది తమ విధులను బాధ్య తాయుతంగా నిర్వహిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యా లను నిరంతరం మెరుగు పరుచుకోవాలని సూచిం చారు.అలాగే, ప్రతి పోలీస్ సిబ్బంది యూనిఫామ్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవ డంతో పాటు, మంచి టర్నౌట్‌ను కలిగి ఉండా లని, విధి నిర్వహణలో వృత్తిపరమైన హుందా తనాన్ని ప్రదర్శించాలని సూచించారు. పోలీసుల ప్రవర్తన, క్రమశిక్షణ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొ న్నారు.ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరికీ లభిస్తుందని ఎస్పీ తెలిపారు. ప్రజల సమస్య లను ఓపికగా వినడం, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరిధిలో చర్యలు తీసుకోవడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా పనిచే యాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారా నికి జిల్లా పోలీస్ శాఖ ప్రాధాన్యతనిస్తుందని, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యత, క్రమశిక్షణ, అంకి తభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సంద ర్భంగా ఎస్పీ పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఆర్ ఐ విజయ్ భాస్కర్, ఆర్ ఎస్సై శిరీష, ఆర్మూడ్ రిజర్వ్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన బి8 ఆర్ ఎస్ నాయకులు



నారాయణపేట అక్టోబర్ 15 : మాగనూరు మండలం లోని మందిపాల్ గ్రామంలో బీఆర్ఎస్ వార్డు మెంబర్లు కే సదాశివ యాంకి నర్సిం లు, బీఆర్ఎస్ కార్య కర్తలు మీదిగేరి ఆంజనేయులు ఎంకె రమేష్ కురువ అర విందు గురువారం రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం గౌడ మందిపాల్ కాంగ్రెస్ నాయకులు రంగప్ప గోపాల్ రెడ్డి ప్రహ్లాద రెడ్డి గోపాల్ శంకర్ ఎల్ నరసింహ ఖలీల్ హాజీ బాబా ఆనంద్ ఎండి రషీద్ చిన్న కథలు హుస్సేన్ హనుమంతు గాంధాల అశోక్ పాల్గొన్నారు.

పాట్నా ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ టోర్నీలో మ్యాచ్ పాయింట్ క్రీడాకారిణుల సత్తా!

అండర్--13 విభాగంలో మెరిసిన చిన్నారులు..

సింగిల్స్, డబుల్స్‌లో మెయిన్ డ్రాకు అర్హత

భవనాసి సాన్వి, దేవరం శ్రీనిధి, లట్టాల సాన్వి ప్రతిభకు ప్రశంసలు





కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి) : జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారిణులు అద్భుత ప్రతిభ కనబరిచారు. బీహార్‌లోని పాట్నాలో అక్టోబర్ 10 నుంచి 15 వరకు నిర్వహించిన అండర్--13 ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో భవనాసి సాన్వి, దేవరం శ్రీనిధి, లట్టాల సాన్వి సత్తా చాటారు. బాలికల డబుల్స్ విభాగంలో భవనాసి సాన్వి, దేవరం శ్రీనిధి జోడీ మెయిన్ డ్రాకు అర్హత సాధించగా, లట్టాల సాన్వి సింగిల్స్‌తో పాటు డబుల్స్ విభాగంలోనూ మెయిన్ డ్రాలో స్థానం సంపాదించి ప్రత్యేక గుర్తింపు పొందింది.ఉత్కంఠభరిత పోరులో సాన్వి, శ్రీనిధి విజయంబాలికల డబుల్స్ విభాగంలో మ్యాచ్ పాయింట్ అకాడమీకి చెందిన భవనాసి సాన్వి, దేవరం శ్రీనిధి జోడీ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించింది. ఏ-జోన్ అకాడమీకి చెందిన పెన్నేరు మన్విత, గోపీచంద్ అకాడమీకి చెందిన కన్విక వంకదారు జోడీతో జరిగిన పోటీలో మ్యాచ్ పాయింట్ క్రీడాకారిణులు చివరి వరకు పోరాడి విజయాన్ని అందుకున్నారు.తొలి సెట్‌లో 15--11తో అధిక్యం సాధించిన సాన్వి, శ్రీనిధి జోడీ రెండో సెట్‌లో 7--15తో ఓటమి పాలైంది. దీంతో మ్యాచ్ నిర్ణయాత్మక మూడో సెట్‌కు చేరింది. కీలకమైన మూడో సెట్‌లో ఒత్తిడిని అధిగమిస్తూ సమన్వయంతో ఆడిన ఈ జోడీ 15--13తో విజయం సాధించింది. ఈ విజయంతో మెయిన్ డ్రాకు అర్హత సాధించి తమ ప్రతిభనునిరూపించుకుంది. సింగిల్స్, డబుల్స్‌లో లట్టాల సాన్వి దూకుడుఇదే టోర్నమెంట్‌లో మ్యాచ్ పాయింట్ అకాడమీ క్రీడాకారిణి లట్టాల సాన్వి సైతం విశేష ప్రతిభ కనబరిచింది. బాలికల సింగిల్స్ విభాగంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన అహోనా బెనర్జీతో జరిగిన మ్యాచ్‌లో 15--7, 15--8తో వరుస సెట్లలో విజయం సాధించింది. ప్రత్యర్థికిఏమాత్రంఅవకాశంఇవ్వకుండాఆత్మవిశ్వాసంతో ఆడిన సాన్వి మెయిన్ డ్రాకు అర్హత సాధించింది. డబుల్స్ విభాగంలో టాప్ సీడ్‌గా ఉండటంతో ఆమె నేరుగా మెయిన్ డ్రాలో స్థానం సంపాదించింది. దీంతో ఈ టోర్నమెంట్‌లో సింగిల్స్, డబుల్స్ రెండు విభాగాల్లోనూ పోటీపడే అవకాశాన్ని దక్కించుకుంది. చిన్న వయసులోనే జాతీయ స్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో రెండు విభాగాల్లోనూ అర్హత సాధించడం విశేషం.క్రీడాకారిణుల విజయాలపై అకాడమీ హర్షం జాతీయ స్థాయి పోటీల్లో మ్యాచ్ పాయింట్బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారిణులు సాధించిన విజయాలు అకాడమీకి గర్వకారణంగా నిలిచాయి. చిన్న వయసులోనే కఠినమైన పోటీల్లో పాల్గొంటూ తమ నైపుణ్యాన్ని, పట్టుదలను చాటుకోవడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ విజయాలపై మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్, ప్రధాన కోచ్ వేణు ముప్పాల సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారిణులు భవిష్యత్తులో మరింత కష్టపడి సాధన చేస్తూ జాతీయ స్థాయిలో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన చిన్నారులను ప్రోత్సహిస్తూ, వారికి మెరుగైన శిక్షణ అందించడం ద్వారా భవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో పేట ప్రాంతం సస్యశ్యామలం

కుంభం శివకుమార్ రెడ్డి

ఈ ప్రాజెక్టు చిట్టెం నర్సిరెడ్డి కి అంకితం

భూములు కోల్పోయిన ప్రతి రైతుకు

న్యాయం జరిగేలా కృషి చేస్తాం

ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన

రైతుల త్యాగాలను మరువం.



నారాయణపేట, అక్టోబర్ 15 : మక్తల్--నారాయణపేట--కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపేట మండలం పెరపల్లి గ్రామంలోని జయమ్మ చెరువులో జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు గురువారం నారాయణపేట జిల్లా మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి, జిల్లా ఆడిషనల్ కలెక్టర్ శ్రీను, ఇరిగేషన్ శాఖ ఎస్. ఈ సత్యనారాయణ లు రైతులతో కలసి భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో రైతులను ఉద్దేశించి మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడు తూ, జయమ్మ రిజర్వా యర్ ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, ఎన్నో ఏళ్ల పోరాటం, రైతుల త్యాగాల ఫలితంగా ఈ రోజు నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని అన్నారు.

నాలుగు దశాబ్దాల పోరాటానికి ఫలితం..

జయమ్మ చెరువు ను రిజర్వాయర్ గా మార్చాడానికి కోసం ఎన్నో కష్టాలు, అవమానాలు, ఆటంకాలను ఎదుర్కొంటూ పోరాటం సాగించామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు.ఆరోజు అధికారంలో ఉన్న కొందరు అవగాహన లేకుండా జయమ్మ చెరువు గురించి మాట్లాడారని,అభివృద్ధి చేయడం చేతకాక, రాజకీయాలు చేశారని ఆరోజే ఒక్క అవకాశం వస్తే ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి ఎలా అభివృద్ధి చేయాలో చేసి చూపిస్తామని ఆరోజు చెప్పిన మాట ప్రకారం ఈరోజు ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామన్నారు.రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.పేర్కొన్నారు. దివంగత నార్సిరెడ్డి గారి ఆశయ సాధనకు ఈ ప్రాజెక్టును అంకితం చేస్తున్నానని భావోద్వేగంతో ప్రకటించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.

మక్తల్-నారాయణపేట-కొడంగల్ సాగునీటి ప్రాజెక్టు మంజూరు లో మరియు వేగవంతంగా నిర్మాణ పనులు ముందుకు సాగేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం అందించారని పేర్కొంటూ, ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు, నిర్వాసిత రైతులకు ఎకరాకు 20 లక్షల పరిహారం పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు.ఈ ప్రాంత ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

భూములు కోల్పోయిన రైతుల త్యాగాలను గౌరవిస్తాం...

రిజర్వాయర్ కోసం భూములు అందించిన రైతుల త్యాగాలను మరువమని, వారిని గౌరవిస్తామని కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.ప్రతి రైతుకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నామని తెలిపారు. రైతుల భూముల్లో ఉన్న బావులు,బోర్లు, చెట్లు, షెడ్లు తదితర ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అర్హత కలిగిన ప్రతి ఒక్కటి నమోదు చేయాలని అధికారులను కోరారు. పరిహారం విషయంలో ఏ రైతుకూ అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు.భూములు కోల్పోయిన కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోయి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రైతులు తనపై,ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటమని ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం విద్యా, వైద్య రంగాలకు వందల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని,తమ చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు.

రైతుల సహకారంతో ప్రాజెక్టు విజయవంతం కావాలి.

ప్రాజెక్టు నిర్మాణానికి భూములు అందించిన రైతులకు, గ్రామ సర్పంచ్ అంజనేయులుకు, ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కుంభం శివకుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయి, నారాయణపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడి నివారణకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి

వేసవి తాగునీటి అవ సరాలపై

ప్రత్యేక దృష్టి సారించాలి.

అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలి.

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట అక్టోబర్ 15 : జిల్లాలో ఎల్‌నినో ప్రభా వం కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గి, నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలు న్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్ట రేట్‌లోని వీడియో కాన్ఫ రెన్స్ హాల్‌లో విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల, మిషన్ భగీరథ, భూగర్భ జల వనరులు, పశుసంవ ర్ధక శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ నెలలోనే పలు ప్రాంతాల్లో బోర్లు ఎండిపోతున్నట్లు క్షేత్రస్థాయి నుంచి సమాచారం అందుతోందని తెలిపారు. గతంలో అనేక సంవత్సరాలుగా నీటిని అందించిన బోర్లు సైతం ప్రస్తుతం ఎండిపోతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. వేసవి నాటికి నీటి సమస్య మరింత తీవ్రతరం కాకుండా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవిలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాటి సామర్థ్యం, నీటి సరఫరా పరిస్థితులు, సమస్యాత్మక గ్రామాలు, తండాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన నిధుల అంచనాలను రూపొందించి, వాటి సమీకరణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలపై శాఖల మధ్య సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాల మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో బోర్ల రీఛార్జ్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మంజూరైన పనులను వేగవంతం చేయడంతో పాటు, లక్ష్యాలకు అనుగుణంగా పనుల పురోగతి సాధించాలని ఆదేశించారు. బోర్ల రీఛార్జ్ నిర్మాణాలకు అవసరమైన సాంకేతిక సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నీటి వనరుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నీటి నిల్వలు, భూగర్భ జలమట్టాలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరా, సాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు నీటి వనరులు, సాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించేలా నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. వాహనాల శుభ్రతకు తాగునీటిని వృథా చేయడం, కుళాయిలను తెరిచి ఉంచడం వంటి చర్యలను నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా నీటి సంరక్షణపై విస్తృత ప్రచారం నిర్వహించాలని డీ పీ ఆర్ వో రషీద్ ను ఆదేశించారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు తగిన సూచనలు చేయాలని కలెక్టర్ తెలిపారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై అవగాహన కల్పించడంతో పాటు, పంటల వైవిధ్యీకరణకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. రైతు వేదికలు, రైతు సదస్సుల ద్వారా నీటి వినియోగంలో పొదుపు, సాగు ప్రణాళికలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. వేసవి కాలంలో తలెత్తే నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు కార్యాచరణ ప్రణాళికల అమలుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు.ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయి బాబా, విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్, నీటి పారుదల శాఖ డీ ఈ ఈ సాల్మన్, పశు సంవర్ధక శాఖ అధికారిని జగదీశ్వరీ, హౌసింగ్ పీడీ శంకర్, మిషన్ భగీరథ డీ ఈ ఈ రంగా రావు, భూగర్భ జల వనరుల శాఖ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


ఎల్ నినో పరిస్థితులను కూడా

రాజకీయం చేయడం దురదృష్టకరం!

ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో వర్షపాతం తగ్గిన

పరిస్థితులను కూడా దీనా రాజకీయ విమర్శలకు

వాడుకోవడం సరికాదు.



సత్తుపల్లి: లోకల్ గైడ్ : వాతావరణ పరిస్థితుల వల్ల ఏర్పడే సమస్యలను ప్రభుత్వ వైఫల్యాలుగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసం? 1951 నుంచి 2026 వరకు దేశంలో ఇలాంటి పరిస్థితులు 16 సార్లు ఎదురైనట్లు పేర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు ప్రభుత్వాల చేతుల్లో ఉండవు. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవడం, వారికి భరోసా కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ఈ కష్టకాలంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా దీనా రైతన్నలకు ధైర్యం చెప్పాల్సింది పోయి, ప్రతి సమస్యకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యురాలిగా చేయడం ఎంతవరకు సమంజసం? కేసీఆర్ హయాంలో కరోనా మహమ్మారి వచ్చినప్పుడు, ఆ విపత్కర పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని విమర్శించిందా? ప్రకృతి, వాతావరణ పరిస్థితులను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం లేదా? ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష బాధ్యతే. అదే సమయంలో, ప్రకృతి పరిస్థితులను కూడా రాజకీయ విమర్శలకు వాడుకోవడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు.రాజకీయాలు చేయాల్సిన అంశాలపై రాజకీయాలు చేయండి. కానీ ప్రతి విషయాన్నీ రాజకీయం చేయకండి!ప్రజలకు అండగా నిలవాల్సిన సమయంలో విమర్శలకే పరిమితమైతే ప్రజల్లో చులకనయ్యే ప్రమాదం ఉంది.రైతులకు కావాల్సింది రాజకీయ విమర్శలు కాదు... ధైర్యం, భరోసా, పరిష్కారాలు!

డా.మట్టా రాగమయి దయానంద్ ఎమ్మెల్యే సత్తుపల్లి నియోజకవర్గం

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రాంరెడ్డి

ఘనంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన..మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీని శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మన ప్రియతమ నాయకులు, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆరెకపూడి గాంధీ నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని, పీఏసీ చైర్మన్ గా ఆయన రాష్ట్రానికి ఎంతో సేవ చేస్తున్నారని కార్పొరేటర్ కొనియాడారు. ఆయన నాయకత్వంలో తామంతా కలిసి పనిచేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుత్ వైఫల్యం.. రైతన్నకు శాపం! సీపీఎం నేత కే.నరేంద్ర

నాణ్యమైన కరెంటు లేక బోరు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి..

పంటలకు అందని సాగునీరు: సీపీఎం నేత



కారేపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్): విద్యుత్ సరఫరాలో సమస్యలు రైతాంగానికి శాపంగా మారాయని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు నాణ్యమైన విద్యుత్ అందక సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. సీపీఎం సీనియర్ నాయకుడు పోతురాజు శేషయ్య 15వ వర్ధంతి సభను పోతురాజు చందర్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అన్నారు. విద్యుత్ సమస్యల కారణంగా బోరు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. చీమలపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని ఎర్రబోడు, మాణిక్యారం, చీమలపాడు, బాజీ మల్లాయగూడెం, బోడి తండా, చింతల తండా, నానునగర్ తండా, పాటిమీదిగుంపు, ముట్లగూడెం, రేలకాయలపల్లి తదితర గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలకు తోడు ఎరువులు, పురుగుమందుల కొరత, సాగునీటి ఇబ్బందులతో రైతులు సతమతమవుతున్నారని నరేంద్ర అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటితో పంటలు పండుతాయని ఆశించిన సింగరేణి మండల రైతాంగానికి నిరాశ ఎదురవుతోందని విమర్శించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు చేపట్టడమే పోతురాజు శేషయ్యకు అర్పించే నిజమైన నివాళి అని నరేంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు అజ్మీర శోభన్ బాబు, మండల కమిటీ సభ్యుడు యనమనగండ్ల రవిబాబు, బాజీ మల్లాయగూడెం శాఖ కార్యదర్శి వల్లెబోయిన కొండలరావు, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ధరావత్ వినోద్ కుమార్, సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రాసబంటి పుల్లయ్య, ఎర్రిపోతు భద్రయ్య, బానోతు వెంకటేష్, చేరు వెంకటేశ్వర్లు, బానోతు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.ం

చాగంటి సీతమ్మకు ఘన నివాళి.. కోటయ్య కుటుంబానికి నాయకుల పరామర్శ

దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు



కారేపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్): మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ సొసైటీ డైరెక్టర్ చాగంటి కోటయ్య తల్లి చాగంటి సీతమ్మ ఇటీవల మృతి చెందగా, బుధవారం నిర్వహించిన ఆమె దశదిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం చాగంటి కోటయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీతమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల నాయకుడు అజ్మీర వీరన్న, మాజీ ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు ధరావత్ పాండ్యా నాయక్, సొసైటీ డైరెక్టర్ కోలేటి రాధాకృష్ణ, మాజీ రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీను నాయక్, తోటకూరి వెంకటేశ్వర్లు, కొత్త తిరుపతయ్య, దుద్దిపాళ్ల భాస్కరరావు, గుగులోతు హరు నాయక్, వెంకయ్య, రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొని సీతమ్మకు నివాళులర్పించారు.

తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రామారావు జన్మదిన వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. : తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోచంపల్లి రమణ రావు జన్మదిన వేడుకలు నల్గొండ జిల్లా కేంద్రంలో చాలా ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా రాష్ట్ర సంఘాల నాయకులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన సంఘ నాయకులు రమణ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా ఎలాంటి అవసరం ఉన్న గాని నేనున్నాను అని చెప్పారు. ఇట్టి జన్మదిన వేడుకలలో ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు, సహకోశాధికారి గూడ రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శి గూడ జయరాం, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, సభ్యులు గూడ రాజు, వేదాంతం శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్- ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు గా నమోదు చేసుకోండి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఉంటూ ఓటరు నమోదుకు అర్హత కలిగి ఉండి, ఇంకా ఓటరుగా నమోదు చేసుకొనని వారు వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నవంబర్ 1 ,2026 అర్హత తేదీగా వరంగల్- ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి తాజా ఓటర్ల జాబితా రూపొందించడం జరుగుతున్నదని, అర్హులైన వారందరూ పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో కోరారు .వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగాం ,ఖమ్మం ,భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలు వరంగల్- ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోకి వస్తాయని, ఈ జిల్లాలలోని డిగ్రీ పూర్తి చేసిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు.అర్హులైన వారు ఫారం 18లో ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లో ఓటరు నమోదుకు నోటీసు జారీ చేసిన సెప్టెంబర్ 28 నుండి నవంబర్ 6,2026 వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 25 న పట్టభద్రుల నియోజకవర్గ ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, ముసాయిదా జాబితా పై నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలను, ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, ఈ ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారం అనంతరం



డిసెంబర్ 30, 2026 న పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టబద్రుల నియోజకవర్గం లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు నవంబర్ 1 ,2026 నాటికి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ లేదా తత్ సమానమైన డిప్లమా పరీక్ష పూర్తి చేసి ఉండాలని, లేదా ఏదైనా విశ్వవిద్యాలయం నుండి సూచించిన విధంగా సమానమైన అర్హతలు కలిగి ఉండాలని , పట్టబద్రుల నియోజకవర్గ ప్రాంతంలో నివాసి అయి ఉండాలని ,సంబంధిత విశ్వవిద్యాలయం లేదా సంస్థ జారీచేసిన ఒరిజినల్ డిగ్రీ డిప్లమా సర్టిఫికెట్ లేదా దాని నకలు సంబంధిత జిల్లాలోని డిజిగ్నేటెడ్ అధికారి లేదా అడిషనల్ డిజిగ్నేటెడ్ అధికారి లేదా గెజిటెడ్ అధికారి చే ధ్రువీకరించి ఉండాలన్నారు.ఓటరుగా నమోదు చేసుకునే వారికోసం ఏ ఈ ఆర్ ఓ మరియు డిజిగ్నేటెడ్ అధికారి కార్యాలయాలలో తగినన్ని ఫారం- 18 లు అందుబాటులో ఉన్నాయని, ఆఫ్ లైన్లో దరఖాస్తులు చేసుకునేందుకు ఫారం -18 తో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, అదనపు ఎలక్ట్రోరల్ నమోదు అధికారి, నల్గొండ అదనపు కలెక్టర్, నోటిఫికేషన్ అధికారుల వద్ద ఫారం -18 లు స్వీకరించబడతాయని ఆయన స్పష్టం చేశారు . ఆన్లైన్లో ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ https://ceotelangana.nic.in ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పట్ట బద్రుల నియోజకవర్గం ఓటరు నమోదు విషయంలో ఏదైనా సందేహాలు, వివరణల కోసం పట్టబద్రుల నియోజకవర్గ ఎలక్ట్రోరల్ నమోదు అధికారులు, కాల్ సెంటర్ ద్వారా ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని, టోల్ ఫ్రీ నెంబర్ 1950 ద్వారా కూడా సమాచారం పొందవచ్చని కలెక్టర్ వెల్లడించారు.

పాల్వంచ ఆసుపత్రికి రాష్ట్రంలోనే ఏకైక ఎకో ఫ్రెండ్లీ అవార్డు

కాయకల్ప అవార్డుల్లో భద్రాద్రి జిల్లా ఆసుపత్రుల ఘనత : 5 ఆసుపత్రులకు 6 అవార్డులు

కొత్తగూడెం, లోకల్ గైడ్ న్యూస్ : కాయకల్ప నాణ్యతా ప్రమాణాల అవార్డుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు సత్తా చాటాయి. జిల్లాలోని ఐదు టీవీవీపీ ఆసుపత్రులకు మొత్తం ఆరు రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయి. కాయకల్ప పరిశీలనకు హాజరైన ఐదు ఆసుపత్రులూ అవార్డులు సాధించి 100 శాతం విజయాన్ని నమోదు చేశాయి. ఈ విజయంతో జిల్లా వైద్య ఆరోగ్య రంగంలో మరో మైలురాయిని చేరుకుంది. మార్చి 2026లో నిర్వహించిన కాయకల్ప నాణ్యతా ప్రమాణాల పరిశీలనలో పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు రెండు అవార్డులు దక్కాయి. ఇందులో రాష్ట్రస్థాయి ఎకో ఫ్రెండ్లీ అవార్డుతో పాటు ప్రశంసా పురస్కారం ఉన్నాయి. భద్రాచలం, ఇల్లెందు, అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రులకు ఒక్కొక్క ప్రశంసా పురస్కారం లభించింది. పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఎకో ఫ్రెండ్లీ రాష్ట్రస్థాయి అవార్డుతో పాటు ప్రశంసా పురస్కారం లభించాయి. భద్రాచలం, ఇల్లెందు, అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రులు ప్రశంసా పురస్కారాలను సాధించాయి. రాష్ట్రంలో ఎకో ఫ్రెండ్లీ విభాగంలో ఏకైక రాష్ట్రస్థాయి అవార్డు పాల్వంచ ఆసుపత్రికి దక్కడం ప్రత్యేకతగా నిలిచింది. ప్రతి ఆసుపత్రికి ఒక్కో అవార్డుకు రూ.లక్ష చొప్పున మొత్తం రూ.5 లక్షల ప్రైజ్‌మనీతో పాటు, పాల్వంచ ఆసుపత్రికి ఎకో ఫ్రెండ్లీ అవార్డు కింద అదనంగా రూ.5 లక్షలు కలిపి జిల్లాకు మొత్తం రూ.10 లక్షల ప్రైజ్‌మనీ లభించనుంది. అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రులు తొలిసారిగా కాయకల్ప నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు హాజరై అవార్డులు సాధించడం విశేషం. పరిశీలనకు వెళ్లిన ఐదు ఆసుపత్రులూ




అవార్డులు గెలుచుకోవడంతో జిల్లా టీవీవీపీ చరిత్రలో ఇది ప్రత్యేక విజయంగా నిలిచింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఇన్‌ఫెక్షన్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, రోగులకు అందించే వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ, నాణ్యతా ప్రమాణాల అమలు వంటి అంశాలను కాయకల్ప్ కార్యక్రమంలో పరిశీలిస్తారు. ఈ ప్రమాణాలను పాటిస్తూ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరచడంలో జిల్లా వైద్య సిబ్బంది కృషి చేశారు. ఆసుపత్రులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాల కల్పనలో గత జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేక సహకారం అందించగా, ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో బి. రాహుల్ నిరంతరం సహకరిస్తున్నారని అధికారులు తెలిపారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవిబాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఆసుపత్రుల సిబ్బందిని సమన్వయం చేశారు. కాయకల్ప్ ప్రమాణాలపై శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలిసారిగా పరిశీలనకు హాజరైన ఆసుపత్రులు కూడా అవార్డులు సాధించేలా కృషి చేశారు. సిబ్బంది అంకితభావంతోనే ఈ ఘనత: డాక్టర్ జి. రవిబాబు : ఈ సందర్భంగా డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవిబాబు మాట్లాడుతూ, జిల్లా టీవీవీపీ చరిత్రలో ఐదు ఆసుపత్రులకు అవార్డులు లభించడం గొప్ప మైలురాయి అని అన్నారు. సిబ్బంది ఈ అవార్డులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అంకితభావంతో, నిబద్ధతతో పనిచేశారని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో ప్రతి ఒక్కరి సమష్టి కృషి ఉందని, అవార్డులు సాధించిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. జిల్లా టీవీవీపీ ఆసుపత్రుల్లో నాణ్యతా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, త్వరలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి అంతర్జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాల ఐఎస్ఓ ధ్రువీకరణ సాధించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ విజయంపై జిల్లా టీవీవీపీ ఆసుపత్రుల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రులకు అవసరమైన మద్దతు అందించిన స్థానిక ప్రజాప్రతినిధులకు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిన మాజీ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో బి. రాహుల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

సైబరాబాద్ ప్రజలకు నీటి కొరత హెచ్చరిక.. పొదుపుగా వాడాలని పిలుపు

ఎల్ నినో ప్రభావంతో తీవ్ర నీటి ఎద్దడి ముప్పు.. కాంగ్రెస్ నేతలు

మిర్యాల రాఘవరావు, మిర్యాల ప్రీతంలు ప్రజలకు విజ్ఞప్తి



శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్రమైన నీటి కొరత వచ్చే అవకాశం ఉందని, ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, యూత్ ఐకాన్ మిర్యాల ప్రీతం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైబరాబాద్ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గి నీటి ఎద్దడి తీవ్రం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. నీటిని వృథా చేయవద్దని, అవసరానికి మించి వాడవద్దని కోరారు. వృథాగా సింగిల్ ఫేస్ మోటార్లు నడపడం తగ్గించుకోవాలని, నల్లా వదిలేసి నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. వాహనాలు కడగడం, రోడ్లపై నీరు చల్లడం వంటివి తగ్గించుకోవాలన్నారు. బకెట్ తో స్నానం చేయడం, తక్కువ నీటితో పనులు ముగించుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంకుడు గుంతలు (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూమిలోకి పంపితేనే భూగర్భ జలమట్టం పెరుగుతుందని, భవిష్యత్ తరాలకు నీరు అందుతుందని వివరించారు. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో కూడా ఇంకుడు గుంతలు, వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కూడా నీటి సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నీటి కొరతను ఎదుర్కోవడానికి ప్రజలు, ప్రభుత్వం కలిసి పనిచేయాలని, నీటి పొదుపును ఒక ఉద్యమంగా చేపట్టాలని మిర్యాల రాఘవరావు, మిర్యాల ప్రీతం పేర్కొన్నారు. నీటిని కాపాడుకుందాం, భవిష్యత్తును రక్షించుకుందాం అని నినదించారు.

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి..


జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 15 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.గురువారం రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం నంబరు 160లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారు, ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులు ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పుల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, మండల ప్రత్యేక అధికారి అపర్ణ, హార్టికల్చర్ అధికారి జ్యోతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూర్యజి, డివిజన్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్పంచులు సంధ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతకు పోలీసులతో కలిసి పనిచేయాలి

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం : డీఎస్పీ అరుణ్ కుమార్





దుమ్ముగూడెం, లోకల్ గైడ్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్, ములకపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నేరుగా పోలీస్ స్టేషన్ నుంచే పర్యవేక్షించే సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు, నేరాల నియంత్రణకు, నేరాల ఛేదనకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికంగా సహకరించిన వ్యాపారులను డీఎస్పీ సన్మానించి అభినందించారు. ప్రజలు, వ్యాపారులు పోలీసులకు సహకరిస్తూ గ్రామాల్లో నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పరిసరాలను డీఎస్పీ పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించి, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, ఎస్ఐ జగన్మోహన్ చారి, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయి కృష్ణ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవం

నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నలగొండ ఇమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్ హైదరాబాద్ రోడ్డు లో శ్రీ సాయి కృష్ణ టిఫిన్ సెంటర్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ యమ దయాకర్ కవిత పాల్గొని ప్రారంభోత్సవం చేయడం జరిగింది శ్రీ సాయి కృష్ణ టిఫిన్ సెంటర్ ప్రొఫెసర్ సాయి కృష్ణ నాగమణి మాట్లాడుతూ మా దగ్గర స్పెషల్ పన్నీరు దోశ గీ మసాలా దోశ స్పెషల్ గా ఉంటుందని తెలియజేశారు


RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకలపల్లి రాంరెడ్డి

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్

-రాజా రాజేశ్వరి నగర్ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. భక్తులకు దసరా శుభాకాంక్షలు

-కొండాపూర్ లో మాతృక ఫెర్టిలిటీ అండ్ లాపరోస్కోపిక్ సెంటర్ ప్రారంభం

-ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ బుధవారం మూడు వేర్వేరు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా హమీద్ పటేల్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా చేస్తున్న సేవలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. "అమ్మవారికి ప్రత్యేక పూజలు" దసరా నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ రాజా రాజేశ్వర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్ తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపి, అమ్మవారి ఆశీస్సులతో అందరి జీవితాలలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. "మాతృక ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం" కొండాపూర్ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీ హైటెన్షన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మాతృక ఫెర్టిలిటీ అండ్ లాపరోస్కోపిక్ సెంటర్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హమీద్ పటేల్ హాజరై, మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ సాయి శివ, డాక్టర్ పూజాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఫెర్టిలిటీ కేర్, లాపరోస్కోపిక్ వైద్య సేవలు, కాస్మెటిక్ గైనకాలజీ విభాగాలలో నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు.

మున్సిపాలిటీ చైర్‌పర్సన్ జ్యోతి రమేష్

విజేతలకు బహుమతులు అందజేసిన టౌన్ సిఐ రఘుపతి





లోకల్ గైడ్ అక్టోబర్ 15 మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దాశరథి వీధి 22వ వార్డులో జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మలతో సందడి చేస్తూ సంప్రదాయ పాటలు, కోలాటాలతో అలరించారు. బతుకమ్మ వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలను పి. మంగపతిరావు వివరించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ మహిళలతో కలిసి కోలాటం ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోటీల్లో ఎంపికైన నాలుగు బతుకమ్మల విజేతలకు చైర్‌పర్సన్ జ్యోతి, మహబూబాబాద్ టౌన్ సీఐ రఘుపతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

షాద్ నగర్ లో 'గోర్ ఇతిహాస్' సినిమా ప్రత్యేక ప్రదర్శన

సినిమాను వీక్షించిన డాక్టర్ చందులాల్ రాథోడ్, జర్నలిస్టు మల్లికార్జున్ నాయక్

హాజరైన ప్రముఖులు, లంబాడీ సంఘం ప్రతినిధులు


(లోకల్ గైడ్ షాద్ నగర్) : లంబాడీ సమాజ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే 'గోర్ ఇతిహాస్' సినిమా షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా థియేటర్‌లో గురువారం ప్రత్యేకంగా ప్రదర్శించారు. మధ్యాహ్నం నిర్వహించిన ఈ ప్రదర్శనలో పలువురు ప్రముఖులు, జర్నలిస్టులు, యువకులు పాల్గొని సినిమాను వీక్షించారు.లంబాడీ సమాజానికి చెందిన చారిత్రక నేపథ్యం, వారసత్వం, సాంస్కృతిక వైభవాన్ని వెండితెరపై ఆవిష్కరించే ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తమ మూలాలు, సంప్రదాయాలు, పూర్వీకుల చరిత్రను భావితరాలకు పరిచయం చేయడంలో ఇలాంటి చిత్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.సాయిబాబా థియేటర్‌లో కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక ప్రదర్శనలో డాక్టర్ చందులాల్ రాథోడ్, జర్నలిస్టు మల్లికార్జున్ నాయక్, డైమండ్ శివ, అరవింద్, వెంకట్, శంకర్ నాయక్, పవన్ చౌహాన్, శివ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. లంబాడీ సమాజ చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించే ఈ చిత్రానికి ఆదరణ లభించడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడలకు ప్రోత్సాహం... సేవా కార్యక్రమాలకు అండగా లయన్స్ క్లబ్




నారాయణపేట అక్టోబర్ 15: సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో అక్టోబర్ 15 నుండి 17 వరకు నిర్వహించనున్న 45వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖో-ఖో ఛాంపియన్‌షిప్ 2026--27 పోటీల్లో పాల్గొనడానికి వెళ్తున్న మహబూబ్‌నగర్ జిల్లా జూనియర్ ఖో-ఖో జట్టుకు రవాణా ఖర్చులను లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట 320ిరా అధ్యక్షులు లయన్ రవికుమార్ గౌడ్ అందించి సహకారం చేశారు. మహబూబ్‌నగర్ ఖో-ఖో అసోసియేషన్ తరపున రవికుమార్ గౌడ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహి స్తూ, యువత భవిష్యత్తుకు తోడ్పడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందంజలో నిలుస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభి నందనీయనన్నారు.ఇలాంటి సహకారం క్రీడాకారుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపి, రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రతిభ కనబర చడానికి దోహదప డుతుందనీ అన్నారు.

కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట అక్టోబర్ 15 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము లో భాగంగా గురువారం నాటికి 106 రోజులకు చేరింది.లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది.రవికుమార్ గౌడ్ అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



లలితా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నారాయణపేట అక్టోబర్ 15 : నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబ భవాని మందిర్ ఎస్ ఎస్ కె సమా జము ధ్రువ పేట నారాయ ణపేట వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు గురువారం లలితా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చా రు.ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హెచ్ సీయూ లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు..ప్రకృతిని పూజించే

-విశిష్ట పండుగ బతుకమ్మ..ఆచార్య పిల్లలమర్రి రాములు

-తెలంగాణ ప్రజలు ప్రకృతిని పూజిస్తూ జరుపుకునే విశిష్ట పండుగ బతుకమ్మ

-హెచ్ సీయూ తెలుగు శాఖలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ప్రజలు ప్రకృతిని పూజిస్తూ జరుపుకునే ఒక విశిష్టమైన పండుగ బతుకమ్మ అని హెచ్ సీయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు. గురువారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ డీన్ ఆచార్య సునీతా మిశ్రా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖతో పాటు హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్, తులనాత్మక సాహిత్య శాఖ, చరిత్ర, రసాయన శాస్త్ర విభాగాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య ఎం.గోనా నాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య స్వరూప రాణి, ఆచార్య రామాచారి, ఆచార్య శ్యామ్ రావు, ఆచార్య భీంసింగ్, ఆచార్య మంజర్, ఆచార్య పి. వారిజా రాణి, ఆచార్య త్రివేణి వంగరి, ఆచార్య భూక్యా తిరుపతి, ఆచార్యులు భుజంగరెడ్డి, పి.విజయ్ కుమార్, బాశెట్టి లత, డి.విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతే లక్ష్యంగా తనిఖీలు.సీఐ వినయ్

గ్రామాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం







లోకల్ గైడ్ మహబూబాబాద్, అక్టోబర్ 15 : గ్రామాల్లో నేరాల నియంత్రణ, అక్రమ కార్యకలాపాల నిర్మూలన, ప్రజల భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు నిర్వహిస్తున్నామని గూడూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వినయ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గూడూరు సర్కిల్ పరిధిలోని కొత్తగూడ పోలీస్ స్టేషన్‌కు చెందిన రౌతుగూడెం, చింతగట్టు తండా గ్రామాల్లో గురువారం తెల్లవారుజామున కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 35 మంది పోలీసు సిబ్బంది పాల్గొని సుమారు 120 ఇళ్ల పరిధిలో తనిఖీలు చేపట్టారు. వాహనాలను తనిఖీ చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ఆరా తీశారు. సరైన పత్రాలు లేదా నంబర్ ప్లేట్లు లేని 24 వాహనాలను గుర్తించారు. తనిఖీల్లో భాగంగా 15 లీటర్ల అక్రమ మద్యం (గుడుంబా), సుమారు 500 లీటర్ల బెల్లం వాష్‌ను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. గ్రామాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ మద్యం తయారీ, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై పోలీసులు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా, నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా నియంత్రించగలమని, గ్రామాల్లో అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం, శాంతిభద్రతలను కాపాడటం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్, యువత స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి శుభాకాంక్షలు

-కలాం ఆశయాలను కొనసాగిద్దాం.. యువతకు పిలుపునిచ్చిన


-సామాజిక కార్యకర్త..బద్దం కొండలరెడ్డి





శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత మాజీ రాష్ట్రపతి, దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మదర్ థెరిసా సేవా సంస్థ చైర్మన్, సామాజిక కార్యకర్త బద్దం కొండలరెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డాక్టర్ కలాం కేవలం రాష్ట్రపతి మాత్రమే కాదని, కోట్లాది మంది యువతకు మార్గదర్శకుడని అన్నారు. అత్యంత సాధారణ కుటుంబం నుండి వచ్చి, అత్యున్నత స్థానానికి ఎదిగిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కలాం చూపిన నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తి నేటి తరానికి ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమించాలని కలాం ఇచ్చిన సందేశాన్ని యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఆయన కలలు కన్న 2020 భారత్, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. మదర్ థెరిసా సేవా సంస్థ తరపున యువతలో స్ఫూర్తి నింపే కార్యక్రమాలు, విద్యా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, కలాం ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామని బద్దం కొండలరెడ్డి తెలిపారు. కలాం జయంతిని యువజన దినోత్సవంగా జరుపుకోవడం సముచితమని ఆయన అన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన పులిపాటి హేమలత గారికి సన్మాన కార్యక్రమం



బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ పులిపాటి హేమలత గారికి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి శాలువాతో సన్మానం చేయడం జరిగింది కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గడగోల్ విజయ్ చారి జిల్లా కార్యదర్శి జయరాం యువజన సంఘం జిల్లా కార్యదర్శి జీవన్ బాబు భైరు సైదులు గౌడ్ కుదతల నాగరాజు సికిందర్ తదితరులు పాల్గొన్నారు

మియాపూర్ సర్కిల్-48లో క్షేత్రస్థాయి తనిఖీలు చేసిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్

మియాపూర్ సర్కిల్-48లో క్రీడా సౌకర్యాలు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ ను పరిశీలించిన

-సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన



సైబరాబాద్, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) కమిషనర్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి జోన్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ఈ, డిప్యూటీ కమిషనర్, ఇతర ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మియాపూర్ సర్కిల్-48 పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో క్రీడా మౌలిక సదుపాయాలు, ప్రజా సౌకర్యాలు, వర్షపు నీటి పారుదల వ్యవస్థను పరిశీలించారు. "పీజేఆర్ స్టేడియం, చందానగర్" కమిషనర్ పీజేఆర్ స్టేడియంలోని బ్యాడ్మింటన్ కోర్టు, బాస్కెట్ బాల్ కోర్టు, స్కేటింగ్ కోర్టు, బాక్సింగ్ కోర్టులను పరిశీలించారు. క్రీడా సౌకర్యాల నిర్వహణ, శుభ్రత, భద్రతను సమీక్షించి, ప్రజల్లో క్రీడల పట్ల ఆసక్తి, ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించేందుకు మౌలిక సదుపాయాలను మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. "హఫీజ్ పేట్ ఫ్లైఓవర్ సమీపంలోని స్పోర్ట్స్ అరేనా" స్పోర్ట్స్ అరేనాను సందర్శించి, క్రీడా సౌకర్యాలను పరిశీలించారు. క్రీడాకారులు, ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేలా ప్రాంగణాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. "జేపీ నగర్, గురునాథ్ చెరువు సమీప స్టార్మ్ వాటర్ డ్రెయిన్" గురునాథ్ చెరువు సమీపంలోని వర్షపు నీటి కాలువను పరిశీలించి, నీరు నిలిచిపోకుండా సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మరమ్మతులు, నిర్వహణ చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు, సకాలంలో నిర్వహణ, శాఖల మధ్య సమన్వయం అవసరమని కమిషనర్ సూచించారు. ఈ తనిఖీలో జోనల్ కమిషనర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జెల్లె హరికృష్ణ కుటుంబ సభ్యులను ఓదార్చి మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్



లోకల్ గైడ్ అక్టోబర్ 15 కేసముద్రం : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం బేరువాడ గ్రామానిక చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు జెల్లె హరికృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మాజీ జెడ్పీటీసీ రావులు శ్రీనాథ్ రెడ్డి జనరల్ సెక్రటరీ కమటం శ్రీనివాస్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి ఈసం లక్ష్మీనారాయణ కౌన్సిలర్లు రావుల వినయ్ రెడ్డి, శరత్ ,ఉపసర్పంచ్ భాస్కర్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్మూర్తి బుచ్చి రాములు, గ్రామ పంచాయతీ నాయకులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన

-బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కీర్తిశేషులు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గచ్చిబౌలి, శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..కలాం రాష్ట్రపతి పదవికి ముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఓ), భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఐఎస్ఆర్ఓ)లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేసి, భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచారని అన్నారు. బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషి చేసి, 1998 పోఖ్రాన్-×× అణు పరీక్షల్లో కీలక పాత్ర పోషించారని, 2002లో రాష్ట్రపతిగా ఎన్నికై దేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. తన ఇండియా 2020 పుస్తకంలో 2020 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే ప్రణాళికలు సూచించిన కలాం, భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నారని. నేటి రేపటి తరాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.

ప్రగతి రిసార్ట్స్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

కుటుంబ సమేతంగా పాల్గొన్న ఉద్యోగులు, విల్లా యజమానులు



లోకల్ గైడ్ న్యూస్ శంకర్‌పల్లి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రగతి రిసార్ట్స్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి, విల్లా యజమానులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో సాగాయి. అందరూ కలిసి బతుకమ్మ పండుగను జరుపుకోవడంతో ప్రగతి రిసార్ట్స్ ప్రాంగణంలో పండుగ సందడి నెలకొంది. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విల్లా యజమానుల మధ్య ఆత్మీయత, ఐకమత్యం వెల్లివిరిశాయి. ఈ వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చిన సంస్థ చైర్మన్ డాక్టర్ జి.బి.కె. రావు, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ చంద్ర, ఫైనాన్స్ డైరెక్టర్ జి.వి. కుమారి, డైరెక్టర్ (పి అండ్ ఏ) ఎం. రామకృష్ణలకు ప్రగతి టీమ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం మధురమైన అనుభూతిని అందించిందని, ఈ సాంస్కృతిక వేడుక విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రగతి టీమ్ పేర్కొంది.

సి ఐ టి యు లో చేరిన రాముల బండ ఆశా కార్యకర్తలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ జిల్లా రాముల బండ పీహెచ్సీ పరిధిలోని ఆశా కార్యకర్తలు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు లకపాక రాజుగారు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ ల సమక్షంలో గురువారం రాముల బండ పీహెచ్సీ దగ్గర చేరినారు. ఈ కార్యక్రమానికి హాజరైన లకపాక రాజు. దండంపల్లి సత్తయ్య లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్లు నిరసన తెలియపరుస్తున్న టెంట్ల వద్దకు వచ్చి వచ్చేది ప్రజా ప్రభుత్వం మేం అధికారంలోకి రాగానే మీ డిమాండ్స్ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు, అధికారంలోకి వచ్చి ఇటీవల వెయ్యి రోజుల సంబరాలు జరుపుకున్నారు తప్ప వారిచ్చిన హామీ మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో లో ప్రకటించిన విధంగా ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని అనేక దఫాలుగా ప్రభుత్వానికి మెమోరాండాలు సమర్పిస్తున్నప్పటికీ దున్నపోతు మీద వాన పడినట్లుగా ఉంటుందన్నారు. ఈనెల 26వన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆశ చూపి మోసం చేసిన గత ప్రభుత్వాలకు ఏ గతి పట్టిందో ఈ ప్రభుత్వానికి కూడా అదే వర్తిస్తుందన్నారు.ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా కార్మికుల హక్కుల కొరకై నిరంతరం నిరసనగలం ఎత్తి పోరాడుతున్నటువంటి సిఐటియు యొక్క పోరాటాల సమరశీలతను చూసినటువంటి ఆశా కార్యకర్తలు తిరిగి తన సొంతగూటికి చేరటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి పోలె సత్యనారాయణ అధ్యక్షత వహించగా భారతి, గీత, సంతోష, సైదమ్మ,సుజాత ,మంగమ్మ , పుష్పలత, తేజేశ్వరి, జ్యోతి ధనమ్మ. సరిత నాగమణి పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకలపల్లి రెండ్డి

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు

ఆరెకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు, కేక్ పంపిణీ..బలరామ్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మన ప్రియతమ నాయకులు, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమోహన్ రావు, నాగరాజు, రేపల్లె అశోక్, మాధవ్, వెంకటయ్య, ప్రేమ్, సాయి చరణ్, మల్లికార్జున్, రవితేజ, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించిన

జనహిత గణేష్ మండలి, టీఎన్జీవో, టీజీవో సంఘాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి 15 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో టీఎన్జీవో, టీజీవో సంఘాల సహకారంతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి సంబరాలను ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ పండుగ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యోగులు, మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను చాటుతుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల విశిష్టతను భావితరాలకు తెలియజేసేలా పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి, వాటిని భావితరాలకు అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వై. గిరి, టీఎన్జీవో కార్యదర్శి, టీజీవో అధ్యక్షుడు దేవేందర్, టీజీవో కార్యదర్శి సాయిరెడ్డి, జనహిత గణేష్ మండలి ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబరాలు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా కలెక్టర్ పాల్గొని గౌరీమాతకు పూజలు నిర్వహించారు. ఉద్యోగులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో డి ఆర్ డి ఎ, హర్టికల్చర్, డిపిఆర్ఓ జిల్లా శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు,మహిళా సంఘాలు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలతో పాటు దసరా పండుగ విశిష్టతను కూడా పిల్లలకు తెలియజేసి, మన ఆచార వ్యవహారాలను వారికి నేర్పించాలని సూచించారు. ప్రభుత్వ విధులు నిర్వహించడంతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని, ఇవి ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలను కాపాడుతూ, రాబోయే తరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటుర్, డి ఆర్ డి ఏ శ్రీనివాస్, సత్తార్,డి పి ఓ జయసుధ, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, సుధాకర్ లాల్ , నర్సింహులు ,ఏ ఓ ఫర్వీహీన బేగం, కలెక్టరేట్ జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

లైసెన్స్ లేని వ్యాపారులపై కొరడా!

అక్రమ కొనుగోళ్లు చేస్తే దాడులు.. చట్టపరమైన చర్యలు తప్పవు: జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ హెచ్చరిక



కారేపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్): లైసెన్స్ లేకుండా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే వ్యాపారులపై దాడులు నిర్వహించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ హెచ్చరించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఇల్లందు మార్కెట్ పరిధిలో సింగరేణి మండలం కూడా భాగంగా ఉందని పేర్కొంటూ, మండలంలో పత్తి, ధాన్యం, మొక్కజొన్న, మిర్చి తదితర వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనుకునే వ్యాపారులు తప్పనిసరిగా మార్కెట్ కమిటీ నుంచి లైసెన్స్ పొందాలని సూచించారు. సంబంధిత అనుమతులు తీసుకున్న తర్వాతే పంట ఉత్పత్తుల కొనుగోలు, నిల్వలు చేపట్టాలని స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు చేపట్టే వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు, పశువుల మార్కెట్ల చట్టం--1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలిపారు. కావున సింగరేణి మండలంలోని పంట ఉత్పత్తుల వ్యాపారులు ముందుగానే లైసెన్స్ పొందాలని, లైసెన్స్‌కు సంబంధించిన వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం సంబంధిత మార్కెట్ కమిటీ కార్యదర్శిని సంప్రదించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ కోరారు

మాజీ ఎమ్మెల్యే జ్ఞాపకార్థం.. బంజారా యువత ఆధ్వర్యంలో ఘనంగా డివిజన్ స్థాయి దసరా క్రీడా పోటీలు

నల్లబెల్లి, అక్టోబర్ 15: నల్లబెల్లి మండలం రుద్రగూడెం పెద్ద తండాలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి దసరా క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్నేహ బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోత్ సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట అభివృద్ధికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, యువతలో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కోటి లింగాచారి, సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, గందె శ్రీనివాస్ గుప్తా, నూటెంకి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

భర్తపై పెట్రోల్ పోసి హత్య చేసిన భార్య అరెస్ట్

రిమాండ్ కు తరలింపు డీఎస్పీ నల్లపు లింగయ్య



నారాయణపేట అక్టోబర్ 15 : భర్తపై పెట్రిలో పోసి నిప్పంటించి హత్య చేసిన భార్యను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నారాయణపేట డి ఎస్పి ఎన్ .లింగయ్య తెలిపారు.మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మడ్వార్ గ్రామంలో భర్తపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భార్య రాములమ్మను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం మరికల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో డీఎస్పీ నల్ల పు లింగయ్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.మడ్వార్ గ్రామానికి చెందిన తెలపల్లి బాలస్వామి (46) వ్యవసా యం చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఆయనకు రాములమ్మతో సుమారు 28 సంవత్సరాల క్రితం వివాహం కాగా, వీరికి ఇద్దరు కుమారులు ఉన్నా రు. పోలీసుల దర్యాప్తు ప్రకారం, బాలస్వామికి గ్రామంలోని మరో మహిళ తో వివాహేతర సంబంధం ఉందనే విషయంపై భార్యా భర్తల మధ్య తరచూ గొడ వలు జరిగేవి. ఈ నేపథ్యం లో భర్తపై కోపం పెంచుకు న్న రాములమ్మ అతడిని హత్య చేయాలని నిర్ణయిం చుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు.ఈ క్రమంలో 2026 సెప్టెంబ ర్ 24వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత బాలస్వా మి ఇంట్లో నిద్రిస్తున్న సమ యంలో, వ్యవసాయ పను ల కోసం ఇంట్లో ఉంచిన పెట్రోల్‌ను అతడిపై పోసి నిప్పంటించినట్లు నిందితు రాలిపై ఆరోపణలు ఉన్నా యి. ఈ ఘటనలో బాల స్వామికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. మొదట మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మాని యా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికి త్స పొందుతూ సెప్టెంబర్ 25వ తేదీన బాలస్వామి మృతి చెందాడు.అయితే, ఈ ఘటనపై తొలుత రాములమ్మ పోలీసులకు తెలిపిన వివరాలు అను మానాలకు తావివ్వడంతో పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తలు పులు తట్టి, కత్తితో బెదిరిం చి తన భర్తకు నిప్పంటించి నట్లు నిందితురాలు మొద ట తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే, సాక్షుల వాంగ్మూలాలు, సంఘటనా స్థలంలో సేక రించిన ఆధారాలు, ఇతర వివరాలను పరిశీలించి విచారణ కొనసాగించగా, ఈ హత్యలో రాములమ్మ పాత్ర వెలుగులోకి వచ్చిన ట్లు తెలిపారు.దర్యాప్తులో భాగంగా సేకరించిన ఆధా రాల ఆధారంగా నిందితు రాలు రాములమ్మను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు వెల్ల డించారు. ఈ కేసులో నిందితురాలిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 103(1), 238 కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.ఈ హత్య కేసు ను ఛేదించిన మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఎస్ఐ రామ్ లాల్, మహిళ ఎస్ఐ మహే శ్వరి, హెడ్ కానిస్టేబుల్, శిరీష కానిస్టేబులు సమీర,రజిత ఇతర పోలీ సు సిబందినీ డీఎస్పీ అభినందించారు

ఉపాధి పనుల్లో వేగం పెంచాలి.

- ఎల్లనినో పరిస్థితుల నేపథ్యంలో కూలీలకు విస్తృతంగా పనులు కల్పించాలి.
- సుస్థిర ఆస్తుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- మద్వాపూర్, నాగారం, రొంపల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించిన డీఆర్‌డీఓ శ్రీనివాస్.





లోకల్ గైడ్/బంట్వారం: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి, కూలీలకు ఎక్కువ మొత్తంలో పని కల్పించాలని డీఆర్‌డీఓ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు, దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే సుస్థిర ఆస్తుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. బంట్వారం మండలంలోని మద్వాపూర్, నాగారం, రొంపల్లి గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి, చేయాత పింఛన్లు, జలసిరి పనులు, మహిళా సమాఖ్య (వీఓ) భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు.

సుస్థిర ఆస్తుల కల్పనకు ప్రాధాన్యం.

ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ పేర్కొన్నారు. వి.వి.జి. రామ్‌జీ పథకం కింద అన్ని గ్రామాల్లో కూలీలకు విస్తృతంగా పనులు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఉపాధి పనులు కేవలం కూలీలకు పని కల్పించడానికే పరిమితం కాకుండా, గ్రామాలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే సుస్థిర ఆస్తుల నిర్మాణానికి దోహదపడాలని స్పష్టం చేశారు. పనుల ఎంపిక, అమలు, పర్యవేక్షణలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

అర్హులందరికీ పింఛన్లు అందేలా చూడాలి.

చేయూత పింఛన్ల విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరవుతాయని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, జలసిరి పనులు, మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్వాపూర్ సర్పంచ్ గోరెమియా, నాగారం సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఓ, ఏపీఎం, ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

పి ఆర్ సి పై తాత్సారం చేస్తే మరొక ఉద్యమం చెయ్యక తప్పదు

ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : పి ఆర్ సి పై ప్రభుత్వం ఇంకా తాత్సారం చేస్తే ఉద్యమం చేయక తప్పదని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక జీఎం గార్డెన్ నల్లగొండ నందు 6వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర సంఘ అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైనది. ముఖ్యఅతిథిగా పి ఆర్ టి యు ఎమ్మెల్సీ పింగిల్ శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతు పి ఆర్ సి సాధన, పెండింగ్ బిల్లుల పరిష్కారం, ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ విధానం రద్దు, యిహెచ్ఎస్ విధానంలోని లోపాలను సరిచేయడం, గురుకుల, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం తదితర సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తన గొంతుకను వందల సార్లు వినిపిస్తున్నానని, పలు మార్లు యి సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్తున్నానని ఐనా నరే ఈ మొండి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తకుండా కనీసం స్పందించడం లేదు అని ఆగ్రహం వెలిబుచ్చారు.సెప్టెంబర్ 1న 35,000 మంది ఉపాధ్యాయులతో ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నాను నిర్వహించడం జరిగిందని ఇక ముందు కూడా సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.చట్ట సబలలలో ఈ సారి ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లు, నిరుద్యోగుల సమస్యల సాధన కోసం నాతో పాటుగా మరొక ఉద్యమ గొంతుక ఉండాలన్న ఆలోచనతో రాబోయే వరంగల్ ఖమ్మం నల్లగొండ నియోజక వర్గం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా లో సుమారు 15 యేండ్లు అధ్యక్షుడు గా పని చేసి ప్రస్తుతం రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి గా ఉన్న సుంకరి బిక్షం గౌడ్ పి ఆర్ టి యు అధికారిక అభ్యర్థిగా ఈ సమావేశం లో ప్రకటించారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచంలో 72,000 సభ్యత్వం కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘం పిఆర్టియు సంఘమని సంఘం స్థాపించినప్పటి నుంచి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఇక ముందు కూడా సమస్యల పరిష్కారం దిశగా పిఆర్టియు సంఘం పనిచేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర సంఘ ప్రధాన ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ గారు మాట్లాడుతూ, వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు అభ్యర్థిగా నన్ను ప్రకటించి నందుకు శ్రీపాల్ రెడ్డికి, రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థుల, నిరుద్యోగుల మరియు విద్యావంతుల సమస్యల గొంతుకగా మారి గత ప్రభుత్వం చేసిన తప్పులే ఈ ప్రభుత్వం చేస్తున్నందున. వారికి తగిన గుణపాటం చెప్పుతామణి వారు చెప్పారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి గారు, పిఆర్టియు అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి గారు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్రెడ్డి, గుండు లక్ష్మణ్, జగన్మోహన్ గుప్త, నల్గొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాళం నారాయణరెడ్డి, మేకల జానారెడ్డి, గీత, త్రివేణి, విజయలక్ష్మి, కళావతి, శ్రీవిద్య, అనిత రెడ్డి, సునీత , 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు వేలాదిగా పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహార పదార్థాలు సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలు పొందాలి

మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,
మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : నాణ్యమైన ఆహార పదార్థాలు సరసమైన ధరలకు అందించి ప్రజల మండల పొందాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి మాజీ జడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి కోరారు.గురువారం ఎమ్మార్పీ ఆఫీస్ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుచి హోటలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోటల్ యజమాని చేన్నగోని వెంకన్న లక్ష్మీ దంపతులు గత 20 సంవత్సరాలుగా రోడ్డు మీద బండి పెట్టి టిఫిన్ సెంటర్ నడిపిస్తూ పట్టణ ప్రజలకు రుచికరమైన ఆహార పదార్థాలను వినియోగదారులు అందించి మనలు పొందారని కొరియాడారు. వినియోగదారుల ఇచ్చిన స్ఫూర్తి ప్రేరణ ప్రోత్సాహంతోనే నేడు రుచి హోటల్లో ప్రారంభించడం అభినందించదగ్గ విషయమన్నారు. రుచికరమైన హోటల్లో సైతం శాఖాహారం ,మాంసాహారంతో పాటు టిఫిన్ కూడా సరసమైన ధరలకు అందించి ప్రజల్లో మరింత మన్న నలు పొందాలని కోరారు. పట్టణ ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఆహార పదార్థాలను అందించి, దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, రాములబండ సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, కార్పొరేటర్ సమీ. హమ్మద్, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఉదయ్ గౌడ్ చిన్నబోయిన నాగేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు .

రీ-సర్వేతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం...

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

భూ రీసర్వే సమయంలో రైతులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలి

వైరా మండలం మేడిబండ రెవెన్యూ గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, అక్టోబర్- 15: లోకల్ గైడ్: ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, నిర్దీత గడువులోగా పూర్తి చేసి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం వైరా మండలం మేడిబండ రెవెన్యూ గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ప్రక్రియ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారుని సమక్షంలో నిర్వహించి, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని రైతులను కోరారు. సర్వే ప్రక్రియలో సంబంధిత భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, రికార్డుల ప్రకారం సర్వే పనులు చేపట్టాలని తెలిపారు.సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచాలని, అభ్యంతరాలకు గడువు ఇచ్చి, అభ్యంతరాలు స్వీకరించి, పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వైరా తహసీల్దారు సురేష్, సంబంధిత అధికారులు, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రాంరెడ్డి

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి,అక్టోబర్ 15 (లోకల్ గైడ్) : తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామం నుండి గొల్లగూడెం గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ములకలపల్లి, గొల్లగూడెం గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యమును మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు తగ్గడంతోపాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు విద్యార్థులకు, ఉద్యోగులు, నిత్యం రాకపోకలు సాగించేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు బులి వీరన్న నాయక్, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, బాల మల్లు యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డుల పంపిణీ.. బతుకమ్మ సంబరాల్లో సందడి!

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తుర్కపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్) : తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగా ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు కీలకమన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు సాగునీరు అందాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, సర్పంచ్ సోమల వెంకటేశం, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏలగల రాజయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మహిళలు పాల్గొన్నారు.

25వ డివిజన్ రిక్కా బజార్

అమ్మ భవాని ఆలయం వద్ద ఘనంగా మహా అన్నదానం



ఖమ్మం : లోకల్ గైడ్:న గరంలోని 25వ డివిజన్ రిక్కా బజార్ అమ్మ భవాని ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఎనిర్వాహకులు తో కలిసి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని పేర్కొన్నారు . ఆకలితో ఉన్నవారికి కడుపునిండా భోజనం పెట్టడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు . అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు . భక్తులు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆమె కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో అమ్మ భవాని గుడి చైర్మన్ గుజ్జరి శ్రీనివాసరావు , ప్రెసిడెంట్ రాకుండు కృష్ణ , గౌరవ అధ్యక్షులు తిరుపతిరావు , శ్రీధర్ , గుజ్జరి నాగేశ్వరావు మరియు మహిళా మండలి భక్తులు పాల్గొన్నారు.

మధిరలో ఘనంగా విజిలెన్స్ అవగాహన కార్యక్రమం

ముఖ్యఅతిథిగా డిప్యూటీ జనరల్ మేనేజర్

అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: అధికారులు



మధిర, అక్టోబర్,15: లోకల్ గైడ్: సమాజంలో, సంస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని మధిరలోని శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ (విజిలెన్స్) మరే సునీల్ కుమార్, విజయవాడ డిప్యూటీ మేనేజర్ కే. శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ రాహుల్, ఖమ్మం సేల్స్ ఆఫీసర్ జక్కం పవన్ నరేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన గ్యాస్ పంపిణీదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సంస్థల అభివృద్ధికి, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు విజిలెన్స్ అవగాహన ఎంతో కీలకమని పేర్కొన్నారు. అవినీతి, లంచగొండితనానికి దూరంగా ఉంటూ నిజాయితీతో విధులు నిర్వహించాలని సూచించారు. అవినీతి రహిత వాతావరణం ఏర్పడటానికి ఉద్యోగులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నవారితో నిజాయితీ, నిష్పాక్షికత, నైతిక విలువలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సంస్థాగత నిబంధనలు, పారదర్శక సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సేల్స్ విభాగం సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

పి ఆర్ సి పై తాత్సారం చేస్తే మరొక ఉద్యమం చెయ్యక తప్పదు .

ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : పి ఆర్ సి పై ప్రభుత్వం ఇంకా తాత్సారం చేస్తే ఉద్యమం చేయక తప్పదని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక జీఎం గార్డెన్ నల్లగొండ నందు 6వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర సంఘ అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైనది. ముఖ్యఅతిథిగా పి ఆర్ టి యు ఎమ్మెల్సీ పింగిల్ శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతు పి ఆర్ సి సాధన, పెండింగ్ బిల్లుల పరిష్కారం, ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ విధానం రద్దు, యిహెచ్ఎస్ విధానంలోని లోపాలను సరిచేయడం, గురుకుల, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం తదితర సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తన గొంతుకను వందల సార్లు వినిపిస్తున్నానని, పలు మార్లు యి సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్తున్నానని ఐనా సరే ఈ మొండి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తకుండా కనీసం స్పందించడం లేదు అని ఆగ్రహం వెలిబుచ్చారు.సెప్టెంబర్ 1న 35,000 మంది ఉపాధ్యాయులతో ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నాను నిర్వహించడం జరిగిందని ఇక ముందు కూడా సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.చట్ట సబలలలో ఈ సారి ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లు, నిరుద్యోగుల సమస్యల సాధన కోసం నాతో పాటుగా మరొక ఉద్యమ గొంతుక ఉండాలన్న ఆలోచనతో రాబోయే వరంగల్ ఖమ్మం నల్లగొండ నియోజక వర్గం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా లో సుమారు 15 యేండ్లు అధ్యక్షుడు గా పని చేసి ప్రస్తుతం రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి గా ఉన్న సుంకరి బిక్షం గౌడ్ పి ఆర్ టి యు అధికారిక అభ్యర్థిగా ఈ సమావేశం లో ప్రకటించారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచంలో 72,000 సభ్యత్వం కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘం పిఆర్టియు సంఘమని సంఘం స్థాపించినప్పటి నుంచి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఇక ముందు కూడా సమస్యల పరిష్కారం దిశగా పిఆర్టియు సంఘం పనిచేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర సంఘ ప్రధాన ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ గారు మాట్లాడుతూ, వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు అభ్యర్థిగా నన్ను ప్రకటించి నందుకు శ్రీపాల్ రెడ్డికి, రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థుల, నిరుద్యోగుల మరియు విద్యావంతుల సమస్యల గొంతుకగా మారి గత ప్రభుత్వం చేసిన తప్పులే ఈ ప్రభుత్వం చేస్తున్నందున. వారికి తగిన గుణపాటం చెప్పుతామణి వారు చెప్పారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి గారు, పిఆర్టియు అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి గారు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్రెడ్డి, గుండు లక్ష్మణ్, జగన్మోహన్ గుప్త, నల్గొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాళం నారాయణరెడ్డి, మేకల జానారెడ్డి, గీత, త్రివేణి, విజయలక్ష్మి, కళావతి, శ్రీవిద్య, అనిత రెడ్డి, సునీత , 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు వేలాదిగా పాల్గొన్నారు.

గ్రామీణ స్వయం సమృద్ధి ఆకాంక్షలకు ప్రతీకగా బహుజన బతుకమ్మ

అరుణోదయ విమలక్క ఆధ్వర్యంలో పెద్దపల్లిలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు ఊరువాడను ఏకం చేస్తూ.. తెలంగాణ సంస్కృతికి బహుజన బతుకమ్మ బాసట!

పెద్దపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్): తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవ సంబంధాలకు, పల్లె సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరినీ ఏకం చేసే సామాజిక వేదికగా మలుస్తూ పెద్దపల్లిలో బహుజన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ స్వయం సమృద్ధి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, బహుజన ప్రజల జీవన వైవిధ్యాన్ని చాటుతూ అరుణోదయ విమలక్క ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పూల పండుగను కేవలం సంప్రదాయ వేడుకగా మాత్రమే కాకుండా, సామాజిక ఐక్యతకు, మహిళల ఆత్మగౌరవానికి, శ్రమజీవుల సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలపాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బహుజనుల ఐక్యతకు బతుకమ్మ వేదికతెలంగాణ సంస్కృతిలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రకృతిలో సహజంగా లభించే రంగురంగుల పూలను పేర్చి, అందంగా బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ మహిళలు జరుపుకునే ఈ పండుగ తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనం. అయితే ఈ సంప్రదాయానికి సామాజిక చైతన్యాన్ని జోడిస్తూ, సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే బహుజన బతుకమ్మ ఉత్సవాల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. కులమతాలకు, ఆర్థిక అంతరాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి పండుగను జరుపుకోవడం ద్వారా సమానత్వం, సోదరభావం, సామాజిక ఐక్యత వంటి విలువలను చాటిచెబుతున్నారు. గ్రామీణ స్వయం సమృద్ధి ఆకాంక్షలకు ప్రతిరూపం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక వనరుల వినియోగం, మహిళల ఆర్థిక స్వావలంబన, శ్రమకు తగిన గుర్తింపు వంటి అంశాలు సమాజ పురోగతికి ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో బహుజన బతుకమ్మ ఉత్సవాలు గ్రామీణ స్వయం సమృద్ధి ఆకాంక్షలను ప్రతిబింబించే సాంస్కృతిక వేదికగా నిలుస్తున్నాయి. పల్లెల్లోని ప్రకృతి సంపదను, పూల సౌందర్యాన్ని, ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ద్వారా స్థానిక సంస్కృతిని కాపాడుకోవడంతోపాటు గ్రామీణ జీవన విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరాన్ని ఈ ఉత్సవాలు గుర్తుచేస్తున్నాయి. గ్రామీణ మహిళలు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తుల వారు, వివిధ బహుజన వర్గాల ప్రజల జీవన పోరాటాలు, ఆకాంక్షలకు సాంస్కృతిక గుర్తింపు లభించాలనే భావన ఈ వేడుకల్లో ప్రధానంగా కనిపిస్తోంది. పల్లె ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ సమాజంలో పరస్పర సహకారాన్ని పెంపొందించడంతోపాటు స్థానిక కళలు, జానపద పాటలు, సంప్రదాయాలకు ప్రోత్సాహం కల్పిస్తాయి.



విమలక్క ఆధ్వర్యంలో సాంస్కృతిక చైతన్యం అరుణోదయ విమలక్క ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహుజన బతుకమ్మ ఉత్సవాలు పండుగ సంబరాలకు సామాజిక చైతన్యాన్ని జోడించే ప్రయత్నంగా నిలుస్తున్నాయి. ప్రజల జీవితాలకు దగ్గరగా ఉండే పాటలు, పల్లె సంస్కృతిని ప్రతిబింబించే కళారూపాలు, బహుజనుల ఐక్యతను చాటే భావజాలంతో ఈ వేడుకలకు ప్రత్యేకత సంతరించుకుంటోంది. బతుకమ్మ పాటల ద్వారా మహిళల అనుభవాలు, గ్రామీణ జీవన చిత్రాలు, సమాజంలోని అసమానతలు, సమానత్వం పట్ల ఆకాంక్షలను వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. సంస్కృతిని ప్రజల జీవితాలతో ముడిపెట్టి, పండుగను సామాజిక చైతన్యానికి వేదికగా ఉపయోగించుకోవడం ఇటువంటి కార్యక్రమాల ప్రత్యేకత. ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, తమ సంస్కృతిని తామే కాపాడుకోవాలనే స్ఫూర్తిని కలిగించడం ఈ ఉత్సవాల ప్రాధాన్యతను మరింత పెంచుతోంది. ఊరువాడ ఏకమై.. పూల పండుగకు కొత్త సొబగులు పెద్దపల్లిలో బహుజన బతుకమ్మ ఉత్సవాలు ఊరువాడ ప్రజలను ఒకచోట చేర్చే వేడుకగా నిలుస్తున్నాయి. బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో పండుగను జరుపుకోవడం తెలంగాణ పల్లెల్లో తరతరాలుగా కొనసాగుతున్న ఆచారం. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి పాల్గొనేలా నిర్వహించే ఉత్సవాలు ప్రజల మధ్య అనుబంధాలను బలోపేతం చేస్తాయి. బతుకమ్మ చుట్టూ మహిళలు చేరి పాటలు పాడటం, లయబద్ధంగా అడుగులు వేస్తూ సంబరాలు జరుపుకోవడం పండుగకు ప్రత్యేక ఆకర్షణ. పూల సౌందర్యం, జానపద గీతాల మాధుర్యం, ప్రజల భాగస్వామ్యం కలిసి తెలంగాణ సంస్కృతిలోని వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి. బహుజన బతుకమ్మ ద్వారా ఈ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలందరికీ చేరువ చేయడంతోపాటు, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే ఆకాంక్ష వ్యక్తమవుతోంది. మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల జీవితాలతో విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉంది. కుటుంబ బంధాలు, ఆడపడుచుల అనుబంధాలు, ప్రకృతి పట్ల ప్రేమ, జీవితం పట్ల ఆశావాదం ఈ పండుగలో ప్రతిబింబిస్తాయి. మహిళల సాంస్కృతిక భాగస్వామ్యానికి, వారి సృజనాత్మకతకు, సామాజిక ఐక్యతకు బతుకమ్మ ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. బహుజన బతుకమ్మ ఉత్సవాల ద్వారా మహిళల ఆత్మగౌరవం, సమాన హక్కులు, సామాజిక గౌరవం వంటి అంశాలకు ప్రాధాన్యం కల్పించే అవకాశం ఏర్పడుతోంది. మహిళలు కేవలం పండుగలో పాల్గొనే వారిగానే కాకుండా, సంస్కృతిని కాపాడే వారిగా, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే శక్తులుగా గుర్తింపు పొందాలనే సందేశాన్ని ఇటువంటి వేడుకలు ముందుకు తీసుకెళ్తున్నాయి. సంస్కృతి పరిరక్షణతో పాటు సామాజిక సమానత్వానికి పిలుపు మారుతున్న కాలంలో సంప్రదాయ పండుగల అసలు స్ఫూర్తిని కాపాడుకోవడం ఎంతో అవసరం. ప్రకృతితో మమేకమై జరుపుకునే బతుకమ్మ పండుగ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను కూడా గుర్తుచేస్తుంది. స్థానికంగా లభించే పూలను ఉపయోగించడం, ప్రకృతి వనరుల పట్ల గౌరవాన్ని పెంపొందించడం, పల్లె సంప్రదాయాలను తరువాతి తరాలకు అందించడం వంటి అంశాలు ఈ పండుగలో అంతర్లీనంగా ఉన్నాయి. అదే సమయంలో సమాజంలోని అన్ని వర్గాలకు సమాన గౌరవం లభించాలి, శ్రమజీవుల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నిండాలి, గ్రామీణ ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించాలి, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలి అనే ఆకాంక్షలకు కూడా బహుజన బతుకమ్మ వేదికగా నిలుస్తోంది. పండుగకు సామాజిక చైతన్యం జోడిస్తున్న బహుజన బతుకమ్మ మొత్తంగా అరుణోదయ విమలక్క ఆధ్వర్యంలో పెద్దపల్లిలో నిర్వహిస్తున్న బహుజన బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, బహుజన ఐక్యత, మహిళల ఆత్మగౌరవం, గ్రామీణ స్వయం సమృద్ధి ఆకాంక్షలను ఒకే వేదికపైకి తీసుకొస్తున్నాయి. పూల పండుగను ప్రజల పండుగగా, ప్రజల పండుగను సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిపే ప్రయత్నం ఈ వేడుకల్లో కనిపిస్తోంది. బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు.. పల్లె జీవన సౌందర్యం, మహిళల ఆత్మగౌరవం, బహుజనుల ఐక్యత, సమానత్వ సమాజ నిర్మాణ ఆకాంక్షలకు ప్రతీక. ఈ స్ఫూర్తితో పెద్దపల్లిలో జరుగుతున్న బహుజన బతుకమ్మ ఉత్సవాలు గ్రామీణ సంస్కృతిని కాపాడుతూ, ఊరువాడ ప్రజలను ఏకం చేస్తూ ప్రత్యేకతను చాటుతున్నాయి. పత్రికలో ప్రచురించే ముందు చిన్న సూచన: ఉత్సవాలు జరిగిన తేదీ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, విమలక్క ప్రసంగంలోని ముఖ్యాంశాలు, ప్రజల స్పందన వంటి వివరాలు అందిస్తే ఈ కథనాన్ని వాస్తవ వివరాలతో మరింత బలంగా, వార్తాపత్రికలో ప్రచురించడానికి అనువుగా తీర్చిదిద్దగలను.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ రెడ్డి గెలుపే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యం కావాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్15(లోకల్ గైడ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక సంస్థ సింగరేణిలో 18 గనులను మూసివేసి, 40 వేల మంది కార్మికుల జీవితాలను రోడ్డున పడేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.సింగరేణి విషయంలో ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని, పదేళ్ల అధికారంలో ఒక్క గనినైనా కాపాడలేకపోయారని మండిపడ్డారు. అప్పట్లో గనుల వేలంపాటలో పాల్గొనకుండా సింగరేణికి అన్యాయం చేసిన బీఆర్ఎస్‌కు ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మూడు గనుల వేలంపాటలో పాల్గొని సింగరేణిని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు.గురువారం వరంగల్‌లో నిర్వహించిన వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఉమ్మడి వరంగల్ జిల్లా సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగించారు.

వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీపీఐతో కలిపి 32 స్థానాల్లో కాంగ్రెస్ పక్షం బలంగా ఉందని మంత్రి తెలిపారు. మిగిలిన రెండునియోజకవర్గాల్లోనూ గతంలో కాంగ్రెస్‌కు గట్టి పట్టు ఉందని గుర్తుచేశారు. ఈ రాజకీయ బలాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంగా మలచుకోవాలని, కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేసి, పట్టభద్రుల



ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు సర్వోత్తమ రెడ్డికి వేయించేలా కృషి చేయాలని సూచించారు. వచ్చే నెల 6వ తేదీ వరకు ఓటు నమోదు, రెన్యువల్‌కు అవకాశం ఉన్న నేపథ్యంలో దసరా సహా పండుగలకు స్వగ్రామాలకు వచ్చే పట్టభద్రులను గుర్తించి, అర్హులైన వారందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా చూడాలన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఒక్క వరంగల్ జిల్లాలోనే సుమారు 47 వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, అర్హులైన ఓటర్లందరి ఓటు నమోదు, రెన్యువల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎన్నికలకు ముందుగానే కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించడం పార్టీ ఎన్నికల సన్నద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రజలకు అనుకూలంగా పనిచేయాలంటే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని పొంగులేటి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటానికి మరింత బలం చేకూర్చేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్న లక్ష్య సాధన దిశగా కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.

మరోవైపు బీఆర్ఎస్, బీజేపీ పరస్పర అవగాహనతో పనిచేస్తున్నాయని విమర్శించిన మంత్రి, ఆ పార్టీల రాజకీయ వ్యూహాలను కాంగ్రెస్ కార్యకర్తలు సమర్థంగా తిప్పికొట్టాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, సర్వోత్తమ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\